ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 7-07-2026 పేజీలు : 16

## పోక్సో కేసులో

# నలుగురు నిందితులు రిమాండ్

కారేపల్లి,జులై 6 (విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండల కేంద్రంలో గల ఓ కళాశాల నుండి ఇంటర్ చదువుతున్న బాలికను కిడ్నాప్ చేసిన నలుగురు వ్యక్తులపై కిడ్నాప్, పోక్సో కేసు నమోదు కాగా,నిందితులను అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్ కు తరలించినట్లు కారేపల్లి ఎస్సై గోపి తెలిపారు .కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ దుర్గాభవాని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు.ఖమ్మం పట్టణంలోని టేకులపల్లి ప్రాంతంలో నివాసముంటూ నిందితుడికి సహకరించిన మరో ముగ్గురు మహిళలను కూడా ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# అయోధ్య రామ మందిరంలో కోట్ల రూపాయల అవినీతి జరిగింది

- బిజెపి నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- బీసీ సంక్షేమ రవాణా శాఖ పొన్నం ప్రభాకర్



12 పేజీలో...

## మల్యాలలో పోలీసుల డాగ్ స్క్వాడ్ తనిఖీలు పాన్ షాపులపై

# ఆకస్మిక దాడులు

మల్యాల, జూలై 06 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టే లక్ష్యంతో మల్యాల పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక పాన్ షాపులను లక్ష్యంగా చేసుకుని, ప్రత్యేకంగా రప్పించిన డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.



2 పేజీలో...



## రాజాపూర్ దుందుభి వాగులో

# ఇసుక దోపిడీ రాజ్యం

మమ్మల్ని ఆపేదెవరు..? అనే ధీమాతో మాఫియా రెచ్చిపోతోంది

- జేసీబీలతో తవ్వకాలు, పంపులతో ఫిల్టరింగ్, ట్రాక్టర్లు-టిప్పర్ లలో తరలింపు.. రాత్రి పగలు తేడా లేకుండా సాగుతున్న అక్రమ దందా
- అధికారులకు నెలనెలా మామూళ్లు ముడుతున్నాయ్. అందుకే అటువైపే చూడరు అని స్థానికుల ఆరోపణ
- వాగు పరిసరాల్లో భూమి కుంగిపోతోంది, బోర్లు ఎండిపోతున్నాయి
- భూగర్భ జలాలు పాతాళానికి పడిపోతున్నాయి, వ్యవసాయం దెబ్బతినే ప్రమాదం
- అక్రమ తవ్వకాలను వెంటనే అడ్డుకోవాలని ప్రజల డిమాండ్
- మమ్మల్ని ఆపేదెవరు అంటూ రెచ్చిపోతున్న మాఫియా.. కళ్లు మూసుకున్న యంత్రాంగం
- అక్రమ తవ్వకాలతో కుంగిపోతున్న నేలలు, అడుగంటుతున్న భూగర్భ జలాలు

జడ్చర్ల,జులై 06,(విజన్ ఆంధ్ర): రాజపూర్ దుందుభి వాగు గుండె కోతకు గురవుతోంది. పట్టపగలే ఇసుక మాఫియా యథేచ్ఛగా రెచ్చిపోతోంది. రాజాపూర్, ముదిరెడ్డిపల్లి, రాయపల్లి, చెన్నావెల్లి, కూచర్కల్ గ్రామాల పరిధిలో వాగును జల్లెడ పడుతున్నారు. దుందుభి వాగు స్థలానికి వెళ్తే కనిపించిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి.

15 పేజీలో...

# 'అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి'

- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- మంత్రి వివేక్ వెంకటస్వామి

మందమర్రి, జూలై 6 (విజన్ ఆంధ్ర) : క్యాతన్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా కేటాయించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా గద్దె రాగడి పరిధిలోని తొమ్మిదో వార్డు అమ్మ గార్డెన్ ఏరియాలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి వివేక్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. వార్డు ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి



9 పేజీలో...

## చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం కమిటీ చైర్మన్ గా కుమార్ యాదవ్



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులోని 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం కమిటీ చైర్మన్ గా కడకంచి కుమార్ యాదవ్ ఎన్నుకున్నారు. ఆలయ ఆవరణలో ధర్మకర్త వెంకటేశ్వరరావు సమక్షంలో ఆలయ కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నర్సింలు, కోశాధికా రిగా ప్రశాంత్ గౌడ్, అన్నదాన ప్రసాద కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి, ఉ పాధ్యక్షుడిగా పెంటయ్య, కోశాధికారిగా వెంకటేష్, లడ్డు పులిహోర కమిటీ అధ్యక్షులుగా డి. భీమ్ రెడ్డి, కె. అంజయ్య, భజన మండలి ఇన్చార్జి అంతయ్య, దేవాలయ ఉద్యోగులుగా రాకేష్, శ్రీధర్, కృష్ణవేణి, అశోక్, రాజు, పోచయ్య నియమించబడ్డారు. ఈమేరకు ధర్మకర్త వెంకటేశ్వరరావు వారిని శాలువాలు కప్పి, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ లు సదానంద్ గౌడ్, గోపాలరెడ్డి ఉన్నారు.

## పెంపుడు జంతువులకు టీకాలు తప్పనిసరి: శంకర్‌పల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్ మానస రెడ్డి



శంకర్‌పల్లి: జూలై 06: (విజన్ ఆంధ్ర): పెంపుడు జంతువుల కు ఎప్పటికప్పుడు టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని శంకర్‌పల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్ మానస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పశు వైద్యశాల ఆవరణలో 24 కుక్కలకి, ఆరు పిల్లులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. టీకాల కోసం రాలేనివారు మంగళవారం పశు వైద్యశాలకు వచ్చి వ్యాక్సిన్ ఉచితంగా తీసుకోవాల్సిందిగా డాక్టర్ కోరారు. తమ పెంపుడు జంతువుల వల్ల ఈ వ్యాధి మనుషులకు సోకుతుందని చెప్పారు. మున్సిపల్ తో, పాటు అన్ని గ్రామాల్లో టీకాలు తీసుకోవాలని తెలియజేశారు.

## మల్యాలలో పోలీసుల డాగ్ స్క్వాడ్ తనిఖీలు పాన్ షాపులపై

# ఆకస్మిక దాడులు

మల్యాల, జూలై 06 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టే లక్ష్యంతో మల్యాల పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక పాన్ షాపులను లక్ష్యంగా చేసుకుని, ప్రత్యేకంగా రప్పించిన డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా ఉండేందుకే ఈ ముందస్తు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మండలంలో గంజాయి లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా జరిగితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.?మండల పరిధిలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వారు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవని పోలీసులు హెచ్చరించారు

# దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలు

### ధన్వాడలో రేణుక ఎల్లమ్మ గుడి విగ్రహ ప్రతిష్ఠాపన
### - ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



కాటారం డివిజన్ ప్రతినిధి, జూలై 6 (విజన్ ఆంధ్ర): దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని, ప్రజల్లో ఐకమత్యం, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మంత్రి శ్రీధర్ బాబు స్వగ్రామమైన ధన్వాడలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో జీవించాలని రేణుక ఎల్లమ్మ తల్లిని ప్రార్థించారు. ధన్వాడ గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసి దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పంటలతో సుభిక్షంగా జీవించాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆడపడుచులకు చీరలు పంపిణీ చేసి వారి సంక్షేమానికి తన మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, ధన్వాడ గ్రామ సర్పంచ్ చిటూరి మహేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, పిసిసి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ, డీసీసీ ఉపాధ్యక్షురాలు కుంభం సప్న, మాజీ ఎంపీటీసీలు జాడి మహేశ్వరి, ఉడుముల విజయ రెడ్డి, మాజీ సర్పంచ్ కారంగల తిరుపతి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు చిటూరి రాజలింగం గౌడ్, కారెంగల వెంకట్రాజం, తదితరులు పాల్గొన్నారు. డిఎస్పీ సూర్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# ఎర్రగడ్డ రైతు బజార్‌లో ప్లాస్టిక్ సంచులకు చెక్..



**-క్లాత్ బ్యాగుల వినియోగానికి శ్రీకారం**

**-ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యమని పిలుపు**

**-ఉచితంగా క్లాత్ బ్యాగుల పంపిణీ**

**-"మనం మారితే.. మన ఊరు మారుతుంది" అంటూ సందేశం**

కుత్బుల్లాపూర్, జులై 6 (విజన్ ఆంధ్ర) పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో ఎర్రగడ్డ రైతు బజార్‌లో ఆదివారం "ప్లాస్టిక్ బ్యాగ్ నిషేధం- క్లాత్ బ్యాగ్ వినియోగం"పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిరోధించి, వస్త్ర సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్ వి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతోందన్నారు. ముఖ్యంగా యువతలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో భాగంగా రైతు బజార్‌కు వచ్చిన వినియోగదారులకు ఉచితంగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ సంచులకు బదులుగా వస్త్ర సంచులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. కూరగాయలు, పండ్ల విక్రయదారులు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేసి, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉ ంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తిరుపతి రెడ్డి కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా నేల, నీరు కలుషితమవడంతో పాటు మురుగు కాల్వలు మూసుకుపోయి పర్యావరణ సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయని తెలిపారు. కిరోసిన్ ఆధారిత ప్లాస్టిక్ కవర్లలో ఆహార పదార్థాలు తీసుకెళ్లడం వల్ల హానికర రసాయనాలు ఆహారంలో కలిసే ప్రమాదం ఉందని, ఇది అనేక అనారోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ అన్నెం కోటిరెడ్డి, పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అమరేందర్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. చివరగా "మనం మారితే... మన ఊరు మారుతుంది" అనే సందేశంతో ప్రతి కుటుంబం ప్లాస్టిక్‌కు స్వస్తి పలికి, క్లాత్ బ్యాగుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## వైటీపిఎస్ లో సిఎచ్ పి ఏఎచ్ పి ప్రైవేటీకరణకు నిరసనగా 7న చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన విద్యుత్ ఉద్యోగులు



భూపాలపల్లి జిల్లా జూలై 06 ( విజన్ ఆంధ్ర ) ఘనపురం మండలం చెల్పూర్ కేటీపీపీలో టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో 13వ రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన జూలై 7న "చలో వైటీపీఎస్"కు టీజీపీఈజేఏసీ రాష్ట్ర నాయకుల పిలుపు.

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్ )లో సీహెచ్‌పీ, ఏహెచ్‌పీ నిర్వహణను ప్రైవేటీకరించే టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేటీపీపీలో టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో 13వ రోజు కూడా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రధాన గేటు వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీపీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ప్రైవేటీకరించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. వైటీపీఎస్ ఉద్యోగుల న్యాయమైన ఉద్యమానికి సంఘీభావం తెలిపేందుకు జూలై 7న "చలో వైటీపీఎస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. టీజెన్‌కో (టీ జెన్ కో ), టీజీ ట్రాన్స్‌కో (టీజీ ట్రాన్స్కో ), టీజీఎన్‌పీడీసీఎల్ (టీజీఎన్పీడీసీఎల్ ), టీజీఎస్‌పీడీసీఎల్ సంస్థలకు చెందిన టీజీపీఈజేఏసీ రాష్ట్ర నాయకులు, వివిధ యూనియన్లు, సంఘాల పదాధికారులు పెద్ద సంఖ్యలో వైటీపీఎస్‌కు చేరుకుని అక్కడి ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించనున్నారు. వైటీపీఎస్ ప్రైవేటీకరణ టెండర్‌ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసి, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణతో పాటు ఉద్యోగుల హక్కులను కాపాడాలని టీజీపీఈజేఏసీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించింది.

## నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

**- టిప్పర్ల ద్వారా ఇష్టానుసారంగా ఇసుక తరలింపు**

**- సిపిఐ ఎంఎల్ జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



భూపాలపల్లి జిల్లా జూలై 06 (విజన్ ఆంధ్ర) టేకుమట్ల... మండలంలో కలికోట గ్రామం వంచాయతీ మానేరు వాగు నుండి ఇష్టానుసారంగా టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు చలి వాగు పరివాహక ప్రాంతాలైనటువంటి వెలిశాల బుర్నపల్లి ఆసిరెడ్డిపల్లి రాఘవరెడ్డి పేట గ్రామాల్లో ఆనుకొని ఉన్న చలివాగులో ఇష్టానుసారంగా విచ్చలవిడిగా ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇసుక దందా ఆరు దాటిన కొనసాగుతోంది పట్టించుకున్న పాపాన అధికారులు లేరు అధికారుల నిర్లక్ష్యంతో ఇసుక విచ్చలవిడిగా పట్టణ ప్రాంతాలకు ఇందిరమ్మ గృహాల పేరుతో తరలిస్తున్నారు తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ గారు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇసుక దందాను అరికట్టాలని అన్నారు జిల్లా ఉన్నతాధికారులు టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్న అక్రమంగా కొట్టుకుంటున్న ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కొన్ని గ్రామాల్లో గ్రామ అభివృద్ధి పేరిట ఇష్టమైనట్లు ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు అయినప్పటికీ మండల ప్రభుత్వ అధికారులు స్పందించిన దాకాలు కానరావడం లేదు తక్షణమే ఇసుక దందాను అరికట్టాలని అక్రమంగా తరలిస్తున్న వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం రాత్రి 9 అయిన ఇసుక మండలం నుంచి టిప్పర్ల ద్వారా ట్రాక్టర్ల ద్వారా తరలిపోతున్న చూచి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇసుక దందా కొనసాగుతుందని అన్నారు తక్షణమే అరికట్టాలని కోరుతున్నాం ఇంత విచ్చలవిడిగా సహజ సంపదను దోచుకో పోతున్న జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం ఉండడం అనేది విడ్డూరం తప్ప మరొకటి కాదు తక్షణమేస్పందించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం.

# చింతల్‌లో ఆధునిక వైద్య సేవలకు కొత్త చిరునామా

-ప్రాణధార చిల్డ్రన్స్ హాస్పిటల్--నైరా ఫెర్టిలిటీ ప్రారంభం

-డా. ప్రీతి రెడ్డి, కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం

-చిన్నారులు, మహిళలకు నాణ్యమైన వైద్య సేవలే ధ్యేయం

-సేవాభావంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అతిథుల ఆకాంక్ష

కుత్బుల్లాపూర్, జులై 6 (విజన్ ఆంధ్ర): చింతల్ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సేవలను మరింత చేరువ చేసే దిశగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాణధార చిల్డ్రన్స్ హాస్పిటల్--నైరా ఫెర్టిలిటీ ఆసుపత్రిని ప్రముఖ వైద్యురాలు డా. ప్రీతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.ఎం. గౌరీశ్, యువ నాయకుడు గిరిధర్ కూన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ, చిన్నారులు, మహిళలకు అత్యాధునిక సదుపాయాలతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చింతల్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నమ్మకమైన వైద్య సేవలు అందిస్తూ, సేవాభావంతో ముందుకు సాగాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. రోగుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన వైద్యులు, ఆధునిక వైద్య పరికరాలతో చిన్నారులు, మహిళలకు ఉత్తమ చికిత్స అందించేందుకు కట్టుబడి ఉన్నామని వెల్లడించింది.



ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సురేందర్ రెడ్డి, రమేష్ రాజు, శ్రీనివాస్, జ్యోతి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# మల్యాలలో ఘనంగా ముఖర్జీ జయంతి వేడుకలు

మల్యాల, జూలై 06 (విజన్ ఆంధ్ర): భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ.. ఏక్ దేశ్ మే దో నిశాన్ దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా... నహీ చలేగా... అనే నినాదంతో దేశ సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేసి, జమ్మూ కశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగంగా నిలపాలనే గొప్ప సంకల్పంతో ఉద్యమించిన మహనీయుడు అని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుకు తీసుకెళ్తుందని, దేశ సమైక్యత, సమగ్రత కోసం పార్టీ



కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు పొన్నగంటి గౌతం, సీనియర్ నాయకులు కర్భూజ చక్రం గౌడ్, మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్, నాయకులు నీలం రవి, జిల్లాల రమేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాగితాలపై ఆమోదం కాదు...నేలపై బీటీ రోడ్డు ఎప్పుడు..?

టేకులపల్లి జూలై 06(విజన్ ఆంధ్ర) : ఇది రోడ్డా... లేక గుంతల వరుసా?" అనే ప్రశ్న టేకులపల్లి మండలంలోని ఆర్‌డబి రోడ్డు (9వ మైలు) నుంచి బానోత్ తులిస్య పొలాల వరకు వెళ్లే మార్గాన్ని చూసిన ప్రతి ఒక్కరి నోటి నుంచి వినిపిస్తోంది. ఎన్నో సంవత్సరాలుగా ఈ రహదారి అభివృద్ధికి నోచుకోకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే రహదారంతా నీటితో నిండిపోతుంది. ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ రోడ్డు ఉందో గుర్తించలేని పరిస్థితి నెలకొంటుంది. ద్విచక్ర వాహనదారులు ప్రతిరోజూ ప్రమాదాన్ని ఎదుర్కొంటుండగా, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు తమ విధులకు చేరుకోవడమే సవాలుగా మారింది. స్థానికుల మాటల్లో, ఈ రహదారి నిర్మాణంపై ఎన్నో ఏళ్లుగా హామీలు మాత్రమే వినిపించాయి. ప్రతిసారి ఆశలు చిగురించినా, పనులు మాత్రం ప్రారంభం కాలేదు. అభివృద్ధి పేరుతో ప్రకటనలు వచ్చినప్పుడల్లా ఈ రహదారి పేరు వినిపించినా, క్షేత్రస్థాయిలో మార్పు కనిపించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో 2.40 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి పరిపాలనా ఆమోదం లభించడం ప్రజల్లో ఆశలు రేకెత్తించింది. అయితే గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈసారి కూడా ఆమోదం కాగితాలకే పరిమితం

*ఏళ్ల నిరీక్షణకు ఇక ముగింపు పలుకుతుందా..?రూ. 1.50 కోట్లతో బీటీ రోడ్డు మంజూరు..*

*వర్షం వస్తే బురద, ప్రజల కష్టాలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు..?*

*హామీలకే పరిమితమైన అభివృద్ధి... క్షేత్రస్థాయిలో పనులు ఎప్పుడు ప్రారంభం..?*

*ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన రహదారి... మంజూరు తర్వాతైనా వేగంగా పనులు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి*

*అభివృద్ధి మాటల్లో కాదు... రహదారి నిర్మాణంలో కనిపించాలని స్థానికుల ఆకాంక్ష..!*

*ప్రతి వర్షానికి చెరువుగా మారుతున్న రహదారి*

*- ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణిస్తున్న గ్రామస్థులు*

*- రూ. 1.50 కోట్లతో బీటీ రోడ్డు మంజూరు అయినా పనులు ఎప్పుడు..?*

కాకుండా వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. సంపాదకీయం తరహా ముగింపు.. ఒక రహదారి అనేది కేవలం ప్రయాణానికి మార్గం మాత్రమే కాదు; గ్రామ అభివృద్ధికి, రైతు ఆర్థిక వ్యవస్థకు, విద్యార్థుల భవిష్యత్తుకు, అత్యవసర వైద్య సేవలకు జీవనాడి. ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఈ రహదారి ఇక ఆలస్యం కాకుండా నిర్మాణం పూర్తై ప్రజలకు అందుబాటులోకి రావాలని స్థానికులు కోరుతున్నారు. టేకులపల్లి మండల ప్రజల ప్రశ్నలు..? పరిపాలనా ఆమోదం లభించిన రహదారి పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి? వర్షాకాలం ముగిసేలోపు నిర్మాణ పనులకు శ్రీకారం చుడతారా? ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటారా.?





# డా. బి. వెంకట్‌కు జాతీయ అక్షరరత్న సాహితీ పురస్కారం..

## విజయవాడలో ఘన సన్మానం



నిర్మల్ :జూలై 06:విజన్ ఆంధ్ర : నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి, సంస్కృత భాషా ప్రచార సమితి ఆదిలాబాద్--నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి. వెంకట్ జాతీయ స్థాయిలో "అక్షరరత్న" సాహితీ పురస్కారం అందుకున్నారు. విజయవాడలో జరిగిన కృష్ణవేణి కవితోత్సవం, అఖిల భారత ద్విశతాధిక కవిసమ్మేళనం సందర్భంగా ఈ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.

నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి, సంస్కృత భాషా ప్రచార సమితి ఆదిలాబాద్--నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి. వెంకట్ జాతీయ స్థాయిలో "అక్షరరత్న" సాహితీ పురస్కారం అందుకున్నారు. విజయవాడలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో శ్రీ శ్రీ కళావేదిక, సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణవేణి కవితోత్సవం, అఖిల భారత ద్విశతాధిక కవిసమ్మేళనం సందర్భంగా ఈ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ నాగభూషణం, జాతీయ ప్రణాళిక అధికారి డా. పార్థసారథి, శ్రీనాథకవి 14వ తరం వారసుడు కావూరి శ్రీనివాస్ శర్మ, తెలుగుదేశం పార్టీ ఎన్నారై కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, సినీ--టీవీ నటి, ట్రాన్స్‌జెండర్ మేకల హర్షిణి చేతుల మీదుగా డా. వెంకట్‌కు సన్మానం నిర్వహించారు. సన్మానంలో భాగంగా సంప్రదాయ పండిత టోపీ, శాలువా, పూలమాల, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, అలాగే 159వ ద్విశతాధిక కవిసమ్మేళనం ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సాహిత్యం, సంస్కృతి, కళలు, సామాజిక సేవా రంగాల్లో డా. వెంకట్ అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగానే ఈ జాతీయ పురస్కారం ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు శ్రీనివాస్, రంగిశెట్టి రామేశ్వరరావు, వరలక్ష్మి, నూక సంపత్, దేరా విజయ్ కుమార్, శ్రీహరికోటి, నాంచారయ్య, రాంచరణ్, గుండాల రాకేశ్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల నుంచి 300 మందికి పైగా కవులు, కవయిత్రులు, రచయితలు హాజరై తమ కవితా గానాలతో సభను అలరించారు

# గాగిల్లాపూర్ ఎక్స్‌రోడ్‌లో ప్రజా సమస్యలపై కావలి గణేష్ క్షేత్రస్థాయి పర్యటన

**-రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సమస్యలపై వినతి**

**-అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్న హామీ**

**-ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ సర్పంచ్ స్పష్టం**



కుత్బుల్లాపూర్, జూలై 6 (విజన్ ఆంధ్ర): 296వ డివిజన్ పరిధిలోని గాగిల్లాపూర్ ఎక్స్‌రోడ్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ సోమవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, తాగునీటి సరఫరాలో అంతరాయాలు, వీధి దీపాల కొరత, పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు, అంతర్గత రహదారుల దుస్థితి, విద్యుత్ సంబంధిత సమస్యలు తదితర మౌలిక వసతుల లోపాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని కావలి గణేష్ హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో దొంతి మహేశ్ ముదిరాజ్, చెల్కల జీవన్ కుమార్‌తో పాటు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

**భారతరత్నతో బాబుజీని గౌరవించాలి.**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ**



షాద్ నగర్, విజన్ ఆంధ్రా జులై 6: భారత మాజీ ఉప ప్రధానమంత్రి డా. బాబు జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, బీసీ జనసేన ఆధ్వర్యంలో సోమవారం డా. బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహా మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్‌తో కలిసి రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడారు. భారత రాజకీయాల్లో ఓటమి ఎరుగని నాయకుడిగా, సుదీర్ఘకాలం ప్రజాసేవలో నిలిచిన మహానేతగా బాబు జగ్జీవన్‌రామ్ చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ రచనా కమిటీ సభ్యుడు, మాజీ ఉప ప్రధానిగా దేశ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచిన డా. బి.ఆర్. అంబేద్కర్ అయితే, ఆ హక్కులు అమలులోకి రావడానికి చట్టసభల్లో నిరంతరం పోరాడిన నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు. కార్మిక, వ్యవసాయ, రక్షణ, రైల్వే, కమ్యూనికేషన్ తదితర కీలక శాఖలకు మంత్రిగా పనిచేస్తూ దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. హరిత విప్లవానికి ఊతమిచ్చిన నాయకుడిగా, కార్మిక సంక్షేమ చట్టాల రూపకర్తగా, దళిత, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం చట్టసభల్లో గళమెత్తిన ప్రజానాయకుడిగా బాబు జగ్జీవన్‌రామ్ చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించాలని కోరారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహనీయుల ఆశయాల సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గడ్డమీద రమేష్, మేకల వెంకటేష్, వెంకటయ్య టీచర్, రవి గౌడ్, రాములు, బాలు, సాయి, భూషణ్ కుమార్, బొబ్బిలి పాండు, జనగాం శ్రీశైలం, పానుగంటి శీను, ఎర్రోళ్ల సురేష్, సంగం శ్రీనివాస్, లింగారం లింగం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో 'సోషల్ మీడియా ప్రభావం'పై రాష్ట్రస్థాయి సెమినార్

**- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథి**

**- జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే పిలుపు**




టేకులపల్లి, జులై 06 (విజన్ ఆంధ్ర) : డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రభావం, బాధ్యతాయుత జర్నలిజం, ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర వంటి కీలక అంశాలపై రాష్ట్రస్థాయి సెమినార్‌ను ఈ నెల 8న భద్రాచలంలోని అక్షయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ప్రకటించింది. టేకులపల్లి ప్రెస్ క్లబ్‌లో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు ఎండి వై. పాషా, డివిజన్ సహాయ కార్యదర్శి రాయల ప్రశాంత్, డివిజన్ కార్యవర్గ సభ్యులు తవుడోజు సందీప్, తోటకూరి జయంత్, గుడిపూడి నరేష్‌లు పాల్గొని సెమినార్ విశేషాలను వెల్లడించారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి ఒక్కరి జీవితంలో కీలక భాగంగా మారిన నేపథ్యంలో, దాని సానుకూల--ప్రతికూల ప్రభావాలు, తప్పుడు ప్రచారాలను (ఫేక్ న్యూస్) గుర్తించే పద్ధతులు, సమాచార ప్రసారంలో బాధ్యత, ప్రజల్లో మీడియా విజ్ఞానాన్ని పెంపొందించడం, డిజిటల్ మీడియా భవిష్యత్తు వంటి సమకాలీన అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు బి.వి. రమణారెడ్డి, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ అంకిత్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ అరుణ్ కుమార్, ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ హెడ్ శైలేందర్ కుమార్, హెచ్‌ఆర్ జీఎం శ్యామ్ కిరణ్ తదితరులు పాల్గొని ప్రసంగించనున్నారు. సెమినార్ అనంతరం టీయూడబ్ల్యూజే (ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీతో పాటు నూతన డివిజన్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జర్నలిజంలో జవాబుదారీతనం, మీడియా విశ్వసనీయత, సామాజిక బాధ్యతలను మరింత బలోపేతం చేయడమే ఈ రాష్ట్రస్థాయి సదస్సు ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొంటూ, జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ సభ్యులు సిహెచ్. సర్వేష్, బి. దస్రు, మోహన్ బాబు, రామ్ చందర్, ఉపేందర్ రావు, శ్రీకాంత్, వెంకటేష్, సరిలాల్, సాయి కృష్ణ, రాజేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి ఘనంగా నిర్వహణ



శివంపేట, జూలై 6(విజన్ ఆంధ్రా): మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాపు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి సందర్భంగా చిన్నగొట్టిముక్కల గ్రామంలో దీజీ= యూత్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు మాట్లాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దీజీ= యూత్ సభ్యులు బోధనం రమేష్ మరియు యువకులు డాక్టర్ మహేష్, అనిల్, కృష్ణ, గోపాల్, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# హరితహారమే భావితరాలకు వరం

**-లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం**
**-కూకట్‌పల్లి బాలాజీనగర్ పార్క్‌లో హరిత సందేశం**
**-ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటాలని పిలుపు**
**-పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత: అన్నెం కోటిరెడ్డి**
**-వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన**
**-ఉత్సాహంగా పాల్గొన్న లయన్స్ సభ్యులు, స్థానికులు**



కుత్బుల్లాపూర్, జూలై 6 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణే భావితరాలకు మనం అందించగల గొప్ప సంపద అని, ప్రతి ఒక్కరూ వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని లయన్స్ క్లబ్ పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనాత్‌నగర్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కూకట్‌పల్లి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కూకట్‌పల్లి బాలాజీనగర్ కాలనీ పార్క్‌లో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించాలంటే విస్తృతంగా మొక్కలు నాటడం ఒక్కటే శాశ్వత పరిష్కారమని అన్నారు. ప్రతి లయన్స్ సభ్యుడు మాత్రమే కాకుండా సాధారణ ప్రజలు కూడా కనీసం ఒక్క మొక్కను నాటి, దానిని సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. మొక్కలు ఆక్సిజన్ స్థాయిలను పెంచడమే కాకుండా ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ ఎక్కింటి వెంకట్‌రెడ్డి, కార్యదర్శి లయన్ శ్రీనివాస్‌రెడ్డి, మునికుమార్, రవీందర్‌రెడ్డితో పాటు లయన్స్ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. కార్యక్రమం హరిత సందేశాన్ని సమాజానికి చేరవేస్తూ విజయవంతంగా ముగిసింది.

## హుస్నాబాద్ కోర్టును తరలించవద్దు

**సిపిఐ అక్కన్నపేటమండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్**

అక్కన్నపేట జూలై 6 విజన్ ఆంధ్ర: లిహుస్నాబాద్ పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉన్న కోర్టును తరలించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అక్కన్నపేటసిపిఐ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యంగా ఉండేలా పట్టణంలో కోర్టు భవనం నిర్మించాలని గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్త కోర్టు భవనాల నిర్మాణం పేరుతో పట్టణానికి దూరంగా నిర్మిస్తే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తాయని పేర్కొన్నారు. కోర్టును తరలించే ఆలోచన మానుకొని, ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని, ప్రస్తుతం ఉన్న ప్రదేశంలోనే కోర్టును నిర్మించాలని సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సాదు ఇంద్రసేనారెడ్డి గ్రామ గ్రామ శాఖ కార్యదర్శు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల భోజన పథకంపై ప్రభుత్వం పునరాలోచించాలి

**--బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్**

తాండూరు జులై 6 (విజన్ ఆంధ్ర) ఉపాధ్యాయులు, కాలేజీల బోధన, బోధనేతర సిబ్బందికి ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం ఆలోచించడం పూర్తిగా అవాస్తవ ప్రాధాన్యతలకు నిదర్శనమని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ తీవ్రంగా వ్యతిరేకించారు.ఒకవైపు రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆరు డీఏలు, పీఆర్సీ అమలు కాక, పెండింగ్ బకాయిలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి రావాల్సిన వేతన ప్రయోజనాలు, డీఏలు, పీఆర్సీ, ఇతర బకాయిలు చెల్లించకుండా, ఉచిత భోజనాల పేరుతో కొత్త పథకాలు తీసుకురావడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. బకాయిలు చెల్లిస్తే వారు తమ ఇంటి నుంచే భోజనం చేసి విధులకు హాజరవుతారు రాజ్ కుమార్ అన్నారు

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో ఇప్పటికీ మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందన్నారు. దాదాపు 430 ప్రభుత్వ కళాశాలల్లో చాక్‌పీస్‌లు, బోధనా సామగ్రి వంటి కనీస అవసరాలకే నిధులు లేక ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితిలో, ఉచిత భోజన పథకానికి నిధులు వెచ్చించడం ఎంతవరకు సమంజసం? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాబట్టి ఉపాధ్యాయులు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆ నిధులను ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి, పెండింగ్ బకాయిల చెల్లింపులకు వినియోగించాలని రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శంకర్‌పల్లిలో మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర ఆకుపచ్చ మరకత శివలింగం

# వెయ్యి ఏండ్ల శతాబ్దాల చరిత్ర కలిగిన సోమేశ్వర స్వామి ఆలయం



శంకర్‌పల్లి, జులై 06 (విజన్ ఆంధ్ర): వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రం కలిగివుండటం అత్యంత ప్రత్యేకం. హైదరాబాద్ నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలోని శ్రీ మరకత శివలింగ సోమేశ్వర స్వామి ఆలయం శతాబ్దాల చరిత్ర ఉంది. ఇక్కడున్న మరకత శివలింగం ముదురు ఆకుపచ్చ (ఎమరాల్డ్) రంగుతో రూపుదిద్దుకుని మెరిసి పోతూ ఉంటుంది. శివలింగం, పార్థివ లింగం, స్పటిక లింగం, సైకత లింగం ఇలా వివిధ రూపాల్లో దర్శనమిస్తుంది.

బ్రహ్మసూత్రం

మహారాష్ట్రలోని పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రం ఇక్కడి లింగానికి ఉండటం ప్రత్యేకత. ఆలయ ప్రాంగణంలోని శాసనంపై లభించిన లిపిని అనువదించిన ఓ చరిత్రకారుడు తెలిపిన వివరాల ప్రకారం క్రీస్తు శకం 1076 -- 1126 మధ్య కాలంలో 6వ పశ్చిమ చాళుక్య రాజైన విక్రమాదిత్య పాలించిన కాలంలో ఈ ఆలయం నిర్మించినట్లు స్థల పురాణం వెల్లడిస్తోంది. క్రీ.శ.1101లో సోమేశ్వరలింగం ప్రతిష్టించారు.

క్షేత్రపాలకుడిగా పాము

కాలభైరవుడు, ఒక దివ్యమైన పాము ఈ ఆలయానికి క్షేత్రపాలకులని భక్తుల విశ్వాసం. దాదాపు 920 ఏండ్ల చరిత్ర ఉన్న ఈ పురాతన ఆలయం కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకోవడంతో 2012లో నూతన గర్భాలయాన్ని నిర్మించారు.

మరకతలింగం

ఈ ఆలయంలోని మరకత శివలింగం అరుదైనది. మరకతం అంటే బుద్ధ గ్రహానికి చెందిన రంగు. పురాణాల ప్రకారం మరకతశివలింగాన్ని పూజించడం వలన కష్టాలు, పా పాలు తొలగిపోతాయని, ఆరోగ్యం మెరుగు పడుతుందని, విద్యాభివృద్ధి చెందుతుందని చెబుతారు. ఈ లింగానికి అభిషేకం, గంధం రాయటంలో ఔషధ గుణాలున్నాయని నమ్ము తారు. ఇక్కడ ఉన్న ఓ రాయిపై రెండు బొటన వేళ్ళు పెట్టి ఏదైనా కోరిక కోరుకుంటే అది నెరవేరే కోరిక అయితే ఆ రాయి దానంతటది కుడి వైపుకు తిరుగుతుందని చెబుతారు.

వెయ్యి కళ్లతో..

ఆలయ ప్రాంగణంలో ఉన్న కాలభైరవుడు వెయ్యి కండ్లతో ఆలయాన్ని రక్షిస్తూ ఉంటాడని భక్తులు చెబుతారు. ఆదివారం ఇక్కడ ఉన్న కాలభైరవుడిని పూజిస్తే సమస్త గ్రహదోషాలు తొలగిపోతాయని స్థల పురాణం వివరిస్తోంది. సుబ్రహ్మణ్య స్వామి నాగు పాము రూపంలో ఇక్కడ నిత్యం సంచరిస్తాడని ప్రతీతి.

వైకుంఠ ప్రాప్తినిచ్చే జలం

ఐదు సోమవారాలుగానీ, ఐదు పౌర్ణములుగానీ, ఐదు మాస శివరాత్రులుగానీ మరకత లింగాన్ని అర్చిస్తే సకల కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. అలాగే పౌర్ణమి నాడు లింగాభిషేకం చేసిన జలాలతో స్నానం చేసిన వారికి వైకుంఠ ప్రాప్తి దక్కుతుందని చెబుతారు. కాగా బ్రాహ్మీ ముహూర్తంలో అభిషేకిస్తే శివుడి కటాక్షం లభిస్తుందని స్థానికులు చెబుతారు.

దేవుడి మాన్యం:

చందిప్ప ఆలయానికి విక్రమాదిత్యుడి కాలంలోనే వందలాది ఎకరాలు మాన్యాలుగా సమర్పించినట్టు ఇక్కడి శాసనం తెలియజేస్తున్నది. ఆలయ నిర్వహణ, విశేష పూజలు, శివరాత్రి వంటి ఉత్సవాల నిర్వహణకు దాదాపు 254 ఎకరాలు కేటాయించినట్లు అందులో ఉన్నది. ఆలయానికి పశ్చిమ దిశలో 153 ఎకరాలు, తూర్పు దిశలో 2.20 ఎకరాలు, వరి పంట, పూలతోట కోసమని 54 ఎకరాలు, ఆలయ అర్చకులకు, నిత్యాన్నదానం కోసం మరిన్ని ఎకరాలు.. ఇలా అపారమైన మాన్యాలు ఉన్నాయని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

ఆలయాన్ని ఎలా చేరుకోవాలి:

చందిప్ప క్షేత్రం హైదరాబాద్ నగరం నుండి 48 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. మెహదీపట్నం, పటాన్ చెరు నుండి శంకర్‌పల్లి వరకు బస్సులో వెళ్లాలి. సికింద్రాబాద్, హైదరాబాద్ రైల్వే స్టేషన్ ల నుండి శంకర్‌పల్లి వరకు రైలు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి చందిప్ప ఆలయానికి ఆటోలు ఉంటాయి.

# ప్రతి నలుగురు పట్టభద్రుల్లో ఒక నిరుద్యోగి

- తెలంగాణలో ప్రతి ముగ్గురులో ఒకరు, ఏపీలో ప్రతి ఐదుగురిలో ఒక నిరుద్యోగి
- ఉపాధి లేదు ఉద్యోగం రాదు
- నిరుద్యోగ కోరల్లో తెలుగు రాష్ట్రాల జన్ జీ
- పీఎల్ఎఫ్ఎస్ సర్వే వార్షిక సర్వే వెల్లడి

విజన్ ఆంధ్ర జులై 6 అక్కన్నపేట : ఒక వైపు రోజురోజుకూ పట్టభద్రుల సంఖ్య పెరుగుతుండగా, అందుకు తగ్గట్లు ఉపాధి అవకాశాలు దొరకక మరో వైపు నిరుద్యోగ సైన్యం పెరుగుతోంది. దేశ మొత్తం మీద సాధారణ నిరుద్యోగం తగ్గ ముఖం పడుతున్నప్పటికీ, గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్స్ వంటి విద్యాధికులకు ఉపాధి అవకాశాలు లేక, ప్రభుత్వ ఉద్యోగాలు రాక నిరుద్యోగం పెరుగుతోంది. ముఖ్యంగా, దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. దేశ వ్యాప్తంగా పట్టభద్రుల్లో నిరుద్యోగ రేటు సాధారణ నిరుద్యోగం కంటే మూడింతలు అధికంగా ఉన్నట్లు ఇటీవల కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే(పీఎల్ఎఫ్ఎస్) 2025 నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం దేశం మొత్తంలో సాధారణ నిరుద్యోగిత రేటు 3.1 శాతం మాత్రమే ఉండగా, 15 సంవత్సరాలు పైబడిన సెకండరీ విద్య లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన నిరుద్యోగుల్లో 6.5 శాతంగా నమోదయింది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యావంతుల్లో నిరుద్యోగిత రేటు 6.0 శాతం కాగా, పట్టణ ప్రాంతాల్లో 7.2 శాతంగా ఉంది. తెలంగాణలో నిరుద్యోగిత అధికం..

దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పట్టభద్రుల్లో నిరుద్యోగ శాతం అత్యధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇక్కడ పట్టభద్రుల్లో 35.9 శాతం మంది నిరుద్యోగ కోరల్లో చిక్కుకున్నారు. ప్రతి ముగ్గురు గ్రాడ్యుయేట్లలో ఒకరు నిరుద్యోగిగా మిగిలిపోయారు. పోస్ట్ గ్రాడ్యుయేట్లు, అంతకంటే పై చదువు చదివిన వారిలో 44.3 శాతం మంది అనగా, దాదాపు సగం మంది నిరుద్యోగులుగా ఉన్నారు. రాష్ట్రంలో మొత్తం నిరుద్యోగ రేటు 3.3 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, విద్యాధికుల్లో నిరుద్యోగం అత్యధికంగా ఉండటం గమనార్హం. ఈ గణాంకాల ప్రకారం తెలంగాణ శ్రామిక మార్కెట్లో పాల్గొంటున్న ప్రతి 10 మంది పట్టభద్రుల్లో నలుగురు, ప్రతి ఇద్దరు పోస్ట్ గ్రాడ్యుయేట్లలో దాదాపు ఒకరు నిరుద్యోగులుగా ఉన్నారు.లి

## పోడు భూముల సమస్యను పరిష్కరించండి

- మంత్రిని కోరిన బోథ్ ఎమ్మెల్యే

బోథ్, జూలై 6. (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా లోని ఇచ్చోడ, గుడిహత్నూర్ మండలంలోని కేశవపట్నం, బాబ్జిపేట్, గుండాల, లింగాపూర్, జోగిపేట్, ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యను పరిష్కరించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంత్రిని కోరారు. సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్‌ను హైదారాబాద్ లోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పోడు భూముల సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలోని అర్హులైన పోడు రైతులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. మైనార్టీ వర్గాలకు సంబంధించిన ఖబరస్తాన్, ఈద్గాలకు కాంపౌండ్ వాళ్ళు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఇచ్చోడ మండల కేంద్రంలో షాదీఖాన ఏర్పాటు కొరకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదన పెట్టడం జరిగిందని దాన్ని కూడా అధికారిక మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే వినతిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో సమీక్షించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అనిల్ జాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కేశవపట్నం సర్పంచ్ అల్తాఫ్, సదర్ ఇబ్రహీం, సాదిక్, షేక్ సాదిక్, జాకీర్, ఖమర్, జుమ్మ తదితరులు ఉన్నారు.

## కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ధర్నాకు బీసీఎస్సీ జేఏసీ, తెలంగాణ విద్యావంతుల వేదిక సంపూర్ణ మద్దతు



భూపాలపల్లి జిల్లా జులై 06 ( విజన్ ఆంధ్ర ) : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బొగ్గు గనుల వేలం విధానానికి వ్యతిరేకంగా, అలాగే సింగరేణి ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేపట్టిన ధర్నాకు బీసీఎస్సీ జేఏసీ మరియు తెలంగాణ విద్యావంతుల వేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా బీసీఎస్సీ జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి అధికారులు, ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని పేర్కొన్నారు.వెంటనే జీతాల ఎక్స్‌గ్రేషియా పెంపును అమలు చేయాలని, జీతంలో భాగమైన పీఆర్‌పీని పెంచి చెల్లించాలని, పారదర్శకమైన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని, సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

సింగరేణి సంస్థ దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ అని, అలాంటి సంస్థలో పనిచేస్తున్న అధికారుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి అన్ని ప్రజాస్వామ్య శక్తులు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ జోగుల సమ్మయ్య కొత్తూరి రవీందర్ జిల్లా కో ఆర్డినేటర్ జిల్లా నాయకులు శిలపాక హరీష్,మేకల ఓంకార్ రేణుకుంట్ల మహేష్ పక్కల రాజేందర్ పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో టియుడబ్ల్యూజే జిల్లా మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

విజన్ ఆంధ్ర హత్నూర : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ పట్టణంలో టియుడబ్ల్యూజే జిల్లా మహాసభ వాల్ పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు, ఇళ్ల స్థలాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జర్నలిస్ట్ సంఘం నాయకులు, గుండ్లమాచనూర్ సర్పంచ్ శ్రీహరి డిమాండ్ చేశారు.ఈనెల జులై 9న సంగారెడ్డి పట్టణంలోని ఎన్జీవో భవన్లో నిర్వహించనున్న జిల్లా మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులు అందరూ తరలివచ్చి దిగ్విజయం చేయాలని టియుడబ్ల్యు జే జిల్లా ఉపాధ్యక్షులు రావుల కోరి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండలం జర్నలిస్టుల సంఘం సభ్యులు వనరి గారి వీరేశం, తలారి యాదగిరి, బక్క రవి, అంసానిపల్లి వేణు గౌడ్, కొమురగొల్ల నాగేష్ కుర్మా,దస్తగిరి, శ్రీధర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్‌లో రూ.65 లక్షల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

- కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని కొలన్ హన్మంత్ రెడ్డి హామీ
- కొలన్ నారాయణ రెడ్డి కాలనీలో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం
- సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి పనులు

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన కాంగ్రెస్ ఇంచార్జి

శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



కుత్బుల్లాపూర్, జులై 6 విజన్ ఆంధ్ర : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 273వ డివిజన్ నిజాంపేట్ పరిధిలోని కొలన్ నారాయణ రెడ్డి కాలనీలో రూ.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.

కాలనీలో సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.65 లక్షలు మంజూరు చేయించి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కాలనీలోని పలు రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులను పరిశీలించిన ఆయన, స్థానికులు సూచించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కొలన్ హన్మంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కోట మురళి, బాచుపల్లి అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, మౌళేశ్వర్ రావు, ఇందిరా కడియాల, అసోసియేషన్ సభ్యులు రమణ రెడ్డి, చిర్ర శ్రీనివాస్ రెడ్డి, జె. నాగి రెడ్డి, కొలన్ మాణిక్ రెడ్డి, కొలన్ వెంకట్ రెడ్డి, నాగేశ్వర్ రావు, సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, వర్మ రాజు, మామిడ్ల శ్రీనివాస్, గిరిధర్, సత్య ప్రసాద్, విజయ్, జైపాల్ రెడ్డి, కోటి రెడ్డి, ఉపేందర్, కృష్ణ రెడ్డి, కొలన్ కృష్ణ రెడ్డి, కైలాష్, అంజి రెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శంభీపూర్ రాజును పరామర్శించిన హరీశ్ రావు, మహిపాల్ రెడ్డి

- ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన ఎమ్మెల్సీ ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- శంభీపూర్ నివాసానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు



కుత్బుల్లాపూర్, జూలై 6 (విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లాలోని కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును సోమవారం పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు పరామర్శించారు. మాజీ మంత్రి హరీశ్ రావు శంభీపూర్‌లోని రాజు నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కూడా శంభీపూర్ రాజు నివాసానికి చేరుకుని పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకుని, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు శంభీపూర్ రాజును కలిసి పరామర్శించి సంఘీభావం తెలిపారు.

## గట్టమ్మ మృతి అత్యంత బాధాకరం

మందమర్రి, జూలై 6 (విజన్ ఆంధ్ర) : విధుల్లో బాధ్యతాయుతంగా ఉంటూ,అందరితో కలివిడిగా ఉండే హోంగార్డ్ గట్టమ్మ మృతి అత్యంత బాధాకరమన్నారు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్ష రమేష్. సోమవారం ఆమె నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కాగా తోటి సిబ్బంది సైతం గట్టమ్మ మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కష్టకాలంలో ఆమె కుటుంబానికి మందమర్రి పోలీసులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## సర్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- మాజీ కో ఆప్షన్ మెంబర్ ఇర్ఫాన్**



భూపాలపల్లి జిల్లా జులై 06 ( విజన్ ఆంధ్ర ) కేంద్ర ఎన్నికల కమిషనర్ ప్రతిష్టాత్మకంగా గత నెల 25వ తేదీ నుండి ఈ నెల 24వ తేదీ వరకు దేశంలోని నకిలీ, బోగస్, డబుల్, డెత్, పర్మినెంట్ షిఫ్ట్, లాంటి ఓటర్లను గుర్తించి తొలగించే విధంగా ఓటు హక్కుతో భారత దేశ రాజ్యాంగ వ్యవస్థను పటిష్టం చేసే విధంగా ఎస్ ఐ ఆర్ ను (స్పెషల్ ఇంటెన్స్ రివిజన్,,) ను ఇతర రాష్ట్రాలలో పూర్తి చేసుకుని మన తెలంగాణ రాష్ట్రమంతా బూత్ లెవెల్ ఆఫీసర్లను బిఎల్ ఓ మరియు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల బీ ఎల్ ఏ లను నియమించి వారి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు దక్కే విధంగా బీ ఎల్ ఓలను డోర్ టు డోర్ పంపించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కు దక్కే విధంగా ఓటర్ సర్వే కు విచ్చేసిన అధికారులకు ప్రజల సహకరించగలరని భూపాలపల్లి మున్సిపల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఇర్ఫాన్ కోరారు.సర్వేలో ప్రజలందరూ బాధ్యత యుతంగా తమ వంతు బాధ్యతగా భాగ్యసాములు కావాలని సకాలంలో తమరు ఓటర్ నమోదు చేసుకొని బిఎల్ఓ లకు సహకరించాలని కోరడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో బిఎల్ఓ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండలంలో టీపీఎస్ ను ఏర్పాటు చేయాలి




బోథ్, జూలై 6. (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రంగారెడ్డి జిల్లా ఆరుట్ల లో ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను బోథ్ నియోజకవర్గంలోని సొనాల మండలంలో ఏర్పాటు చేయాలని ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన సోనాల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , తెలంగాణ పబ్లిక్ స్కూల్ విశిష్టతను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. సోనాల మండలంలో ని దాదాపు గిరిజన మరియు పేద మధ్యతరగతి కుటుంబీకులు ఉంటారని విద్య యొక్క ఆవశ్యకతను వివరిస్తూ, తెలంగాణ పబ్లిక్ స్కూల్ సోనాలలో నిర్మాణం చేస్తే విద్యార్థు సౌకర్యాలతో పాటు మంచి విద్య అందుతుందన్నారు. ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావులకు విన్నవించామని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శులు లోలపు పోశెట్టి, చౌహాన్ హరి సింగ్, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, సర్పంచులు గైక్వాడ్ శ్రీరామ్, లక్ష్మణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమన్న, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్, మాధవరావు, భీంరావు, ప్రకాష్, పరశురాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా జ్యేష్ఠాభిషేకం



మల్యాల, జూలై 06 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్ల రసాలతో పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారిని విశేషంగా 108 కలశాలను అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి మరియు అర్చకులు అధికారులు, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జ్యేష్ఠాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.

## వివాహ శుభాకాంక్షలతో యతిన్ ట్రస్ట్ నుంచి రూ.5 వేల ఆర్థిక సహాయం

శివ్వంపేట, జూలై 6 (విజన్ ఆంధ్రా): యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌కు చెందిన శ్రీ రమేష్ గారితో, ధీరావత్ అంజయ్య సునీత దంపతుల కుమార్తె హారతి వివాహం సందర్భంగా యతిన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, లింగోజిగూడ మాజీ సర్పంచ్ శ్రీ మేగావత్ రవి గారు యతిన్ ట్రస్ట్ తరఫున నూతన దంపతులకు రూ. 5,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ మేగావత్ రవి మాట్లాడుతూ, నూతన దంపతులు సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో, ఆనందమయ దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షిం చారు. సమాజ సేవలో భాగంగా యతిన్ ట్రస్ట్ నిరంతరం పేద, అవసరమైన కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, యతిన్ ట్రస్ట్ సభ్యులు, పలువురు గ్రామస్థులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా వాణిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గురించి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి

బాల్కొండ విజన్సో ఆంధ్ర జులై 06:- తెలంగాణ ప్రభుత్వశీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ముఖ్య మంత్రి ప్రకటన చేసారని నిజామాబాదు మానవ హక్కుల కౌన్సిల్ సామజిక సాంకృతిక అధ్యక్షులు బి. ఆర్. నర్సింగ్ రావు జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణి తో పాటు

సమాచారం చట్టం పరిధిలో ఐ.పీ.ఓ నేం 082375,తేదీ 06-07-2026.ప్రకారంగా ఎలాంటి సౌకర్యాలు గోన్ గొప్పుల గ్రామాన్ని ఎలా ఎంపిక చేసారని,గోన్ గొప్పుల గ్రామం లోని పాఠశాలలో ఏ మాత్రం సౌకర్యాలు లేవని ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా గోన్ గొప్పుల ను ఎంపిక చేయడంతో బాల్కొండ ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుంది,దీంతో ప్రభుత్వనీకి చెడ్డ పేరు వస్తుందని అయన వినతి పత్రంలో వివరించారు. గోన్ గొప్పుల పాఠశాల భూమి రికార్డు ప్రకారం 4.00 ఎకరాలు ఈ పాఠశాలలో సైన్స్,కంప్యూటర్ లు అన్ని ఒక గదిలో మూలకు పెట్టి ఉన్నాయి. పైగా ఇదే పాఠశాల గగ్రౌండ్ లో గ్రామ పంచాయతి కార్యాలయం ఉంది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం సూచించిన నిబంధనలు అన్ని ఉన్న జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల బాల్కొండ "తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కు అనువైనదిగ ఉంది. పైగా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం "కన్యాకుమారి నుండి కాశ్మీర్ " వరకు వెళ్లే జాతీయ రహదారి ఆనుకొనే ఉంది. రవాణా రోడ్డు సౌకర్యాలు ఉన్నాయి.బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రానికి ఆనుకొని ముప్కాల్, రేంజర్ల, మోర్తాడ్ కమ్మర్పల్లి ఏరుగట్ల మండలాలు ఉన్నాయి పై మండ లాలకు రవాణా సౌకర్యాలు ఉన్నాయి.బాల్కొండ జిల్లా పరీషాద్ ఉన్నత పాఠశాల లో తెలుగు, ఇంగ్లీష్ ఉర్దూ మీడియం విద్యార్థిని విద్యార్థుల సంఖ్య (340) ఉపాధ్యాయుల సంఖ్య (22),గదుల సంఖ్య (20)పైనే ఉన్నాయి.ఈ ఉన్నత పాఠశాలకు ఉన్న క్రీడ మైదానం (మినీ స్టేడియం) పూర్తి చదనుగ (లెవెల్ )తో 4:00 ఎకరాల భూమి ఉంది.ఈ పాఠశాలలో సైన్స్, కంప్యూ టర్, మాథ్స్ ల్యాబులతో అన్ని హంగులతో ఉంది. బాల్కొండ లోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెడితే బాల్కొండ నియోజకవర్గ విద్యార్థులకు మేలు జరుగు తుందని బాల్కొండను కాకుండ గోన్ గొప్పుల లో పెట్టడం వలన ప్రాంత విద్యార్థులు అక్కడికి వెళ్లే పరిస్థితి ఉండదని విద్యార్థుల తల్లి తండ్రులు వాపోతున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పడమటి వైపు నకాష్ గల్లీ లోని ఉన్న ప్రభుత్వ భూములని పూర్వపు ఇన్చార్జ తహసిల్దార్ వినోద్ కుమార్ ప్రభుత్వ సర్వేయర్ తో పాటు పూర్వపు వి.డి.సి సభ్యులు కలిసి తేదీ 16 -12-2022 మరియు 17-12-2022 రోజుల్లో నకాష్ గల్లీ లోని గుట్టలను ఆనుకొని ఓపెన్ ల్యాండ్ అశీతయు ప్రభుత్వ భూములని సర్వే చేసి ప్రభుత్వ భూములను గుర్తించారు.ఇదే విషయాన్ని బాల్కొండ తహసీల్దార్ గారు సర్వే నేం1370,71,72,73,74, 75, 1376, భూములని జిల్లా కలెక్టర్ గారికి లేఖ నేం. బి /506/2022,తేదీ 23-12-2022,రిపోర్టు రూపంలో అంద జేయగ పూర్వపు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఐ. ఏ. ఎస్, గారు పై సర్వే నుంబర్ల భూములన్నియు 1958-61 చేస్లా, పహాణి గ గుర్తిస్తూ ప్రభుత్వ భూములని ఉత్తర్వులను జరిచేశారు.ఈ విషయం బాల్కొండ ప్రజలందరికి తెలిసిందే.ఈ పై భూములు కూడా తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు కేటాయిస్తే స్కూల్ కు కావలసిన ప్లే గౌండ్స్ అన్ని ఇదే భూముల్లో ఏర్పాటు అవుతాయి యని నర్సింగ్ రావు విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర ప్రభుత్వం మరో విద్యా సంస్థ అయిన "ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు" రాష్టంలోని అన్ని నియోజక కేంద్రాల్లో పెట్టాలని ప్రభుత్వ ఉత్తర్వ్యులు ఉన్నాయని పై ప్రభుత్వ ఉత్తర్వ్యుల ప్రకారం బాల్కొండ లో ప్రభుత్వ భూములు అపారశీ, బాల్కొండ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఇప్పుడు ఉన్న మోడల్ స్కూల్ ప్రక్కన గల ముక్కిడి ఫఖీర్, బోదపల్లి గుట్టలతో కలిపి వందల ఏకరాల ప్రభుత్వ భూమి ఉంది. గుట్టల్ని జే. సి. బి. లతో చదును చేసి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తే బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గానికి గుర్తింపు ఇచ్చినట్లు ఉంటుందని ఈ ప్రాంత ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారని అయన విజ్ఞాపన పత్రంలో కోరారు.జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రాన్ని సమాచార చేట్టం పరిధిలో భాగంగ కమిషనర్, సమాచార హక్కు భవన్ హైదరాబాద్ కూడా తగు సమాచారం కోసం పంపించడం జరిగిందని నర్సింగ్ రావు వివరించారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ125వ జయంతి



పెద్ద శంకరంపేట్, జూలై 6: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట్ బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బండల శ్రవణ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బుగుడాల కృష్ణ, ఆరేపల్లి మాజీ సర్పంచ్ శంకర్రావు, టెంకటి వార్డు సభ్యుడు వెంకయ్య, అనిల్, నర్సింలు, సాయిలు, శ్రీధర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




మందమర్రి, జూలై 6 (విజన్ ఆంధ్ర) : కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. సమస్యల త్వరిత పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు అధికారులు చెప్పున్నారు. జీతాలలో అఫ్లేడేషన్ తో పాటు భాగమైన పిఆర్పీ చెల్లింపు సాధన కోసం తమ న్యాయమైన పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే పారదర్శకమైన ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని, సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో బస్వరాజు,రమేష్,తిరుపతి,నరేష్, అనుదీప్,సదానందం పాల్గొన్నారు.

# కొయ్యూరులో ఉచిత వైద్య శిబిరం

## సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

మల్హర్, జూలై 06 విజన్ ఆంధ్ర : తాడిచెర్ల పిహెచ్ సి వైద్యాధికారి ఆదేశాల మేరకు మండలంలోని కొయ్యూరు అంగన్వాడీ కేంద్రం వద్ద సోమవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంప్లో డాక్టర్ సంగీత వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానికులకు రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఎస్తేరు, సుజాత, ఆశావర్కర్లు వసుమతి, ఉమ పాల్గొన్నారు. అనంతరం స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు చేసి, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు. ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో కాసం ఫ్యాషన్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

గజ్వేల్, 06 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : ఆట పాటలతో సందడి చేసి అభిమానులను అలరించిన సినీ తార ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో సోమవారం రోజు కాసం ఫ్యాషన్స్ 28వ స్టోర్ ను అనసూయ భరద్వాజ్ జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో కాసంఫ్యాషన్స్ పేరు గాంచిందని అన్నారు. ఈ స్టోర్ ను లో ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా అనసూయ భరద్వాజ్ కాసం ఫ్యాషన్స్ లోని లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు. గజ్వేల్ చుట్టు పక్కల ప్రాంత వాసులు షాపింగ్ కాసం ఫ్యాషన్స్ లో చేయాలని అన్నారు. కాసం షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 5 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో 28 స్టోర్స్ ప్రారంభించాం అని అన్నారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. తమ సంస్థ ద్వారా గజ్వేల్ లో స్థానికులకు నిరక్ష్యరాసులవారికి ప్రభుత్వ జాబ్ అవకాశం లేని వారికి 150 మందికి ఉపాధి కల్పిస్తున్నమన్నారు. సాఫ్ట్వేర్ జాబ్స్ కూడా నమ్మకం లేదని తమ వద్ద సామాన్య వ్యక్తులకు కూడా ఉపాధి గ్యారంటీ అన్నారు.



తొలుత సినీనటి అనసూయ భరద్వాజ్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో కాసం షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు రాజమౌళి, గాడిపల్లి భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు ఎన్.సి. సంతోష్, షాపింగ్ మాల్ నిర్వాహకులు పుల్లూరు అరుణ్ కుమార్, విశాల్, వరుణ్, అరుణ్, కార్తీక్, కాసం ఫణిత్, కాసం సాయికృష్ణ, యాంసాని ప్రవీణ్ తో పాటు పట్టణంలోని ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

## ఘనంగా నివాళులర్పించిన బీజేపీ నాయకులు

వేములవాడ అర్బన్ జూలై 06 (విజన్ ఆంధ్ర ): వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. దేశ ఐక్యతకు, అఖండ భారతావని కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకర్ల లక్ష్మణ్, సీనియర్ నాయకులు సురావు వెంకట్, రేగుల పరుశురాం పాల్గొని ముఖర్జీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



పిలుపునిచ్చారు. వీరితో పాటు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్, మండల ఉపాధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్, తిప్పరవేణి రాజు, మండల కార్యదర్శి సంజీవరెడ్డి, పార్టీ నాయకులు పల్లెబోయిన శేఖర్, పెరంగని మల్లేశం, పోచంపల్లి భాను, కంసాని రాము, చింతకుంట నరసయ్య, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు స్ఫూర్తిగా నిలవాలి

## : మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

చేవెళ్ల, జూలై 06 (విజన్ ఆంధ్ర) : బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలోకి తీసుకువచ్చి సమాజాభివృద్ధికి పాటుపడాలి అని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. సోమవారం భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయానికి జీవితాంతం సేవలందించిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేఎస్ రత్నం మాట్లాడుతూ... దేశ నిర్మాణంలో బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం సాధనకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి దేశానికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజాసేవను పరమావధిగా భావించి నిస్వార్థంగా పనిచేసిన మహానేతగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. యువత ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ శ్రీశైలం యాదవ్ సీనియర్ నాయకులు అంజనేయులు గౌడ్, మాణిక్య రెడ్డి, కుంచం శ్రీనివాస్, గోటూరి జయశంకర్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి



జనరల్ సెక్రటరీ, పత్తి సత్యనారాయణ, చేగూరి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిసరి శ్రీకాంత్ రెడ్డి, శివకుమార్ గౌడ్, నాగరాజు గౌడ్, గుడుపల్లి మధుసూదన్ రెడ్డి, కృష్ణమోహన్, కరకే సత్యనారాయణ అభిషేక్ రెడ్డి,బండారి చంద్రశేఖర్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, వడ్డే గణేష్, జై సింహారెడ్డి, వెంకటేష్ పాగ, అత్తెల్లి శేఖర్ రెడ్డి, మాల నరేష్ , భరత్, కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎర్ర గోవర్ధన్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం: దేవర సమతావెంకట్ రెడ్డి



చేవెళ్ల, జూలై 06 (విజన్ ఆంధ్ర): బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలి అని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని దేశ సేవలో విశిష్ట పాత్ర పోషించిన మహానేతగా బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయులని పేర్కొన్నారు. అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం అలుపెరగని కృషి చేశారని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, ప్రజాసేవ విలువలను ఆచరణలో చూపిన గొప్ప నాయకుడిగా దేశ చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బండారి శైలజాఆగిరెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు గడ్డమీది పెంటయ్య గౌడ్, బేగరి రాములు, మాజీ ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, బిజెఆర్ యూత్ అధ్యక్షులు కొజెంక్కి యాదయ్య, నాయకులు గిరిధర్ రెడ్డి, కవ్వాడి రాజావర్ధన్ రెడ్డి, పీసరి దామోదర్ రెడ్డి, బుర్ల మహేష్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం ఆదేశాల మేరకు కదిలిన మునిసిపల్ యంత్రాంగం



భువనగిరి జూన్ 06(విజన్ ఆంధ్ర): రాం నగర్ కి సంబంధించిన డ్రైనేజి పనులు పూర్తి చేయకపోవడంతో, మురుగునీరు అంతా ప్రయివేటు ప్లాటులో ఆగిపోయి ఇబ్బంది అవుతుందని స్థానికులు కౌలుపుల వెంకటేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వెంటనే స్పందించి మునిసిపల్ కమిషనర్ మరియు ఏఇ , కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, తాహెరా బబ్లు, బొంతల నర్సింగరావులతో కలిసి పరిశీలించడం జరిగింది అని తెలిపారు.కమిషనరు సమస్య పరిష్కారం కోసం వెంటనే ప్రణాళికలు తయారు చేయాలనీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ భోగిరి పట్టణంలోని పలు కాలనీలలో ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోయిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తుండడంతో, భోనగిరి పట్టణంలోని పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, భోనగిరి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని తెలిపారు.

# స్వర్ణ గిరిలో ఘనంగా సుప్రభాత సేవ

భువనగిరి జూన్ 06(విజన్ ఆంధ్ర): వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.
స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# 'అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి'

## - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
## - మంత్రి వివేక్ వెంకటస్వామి

మందమర్రి, జూలై 6 (విజన్ ఆంధ్ర) : క్యాతన్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా కేటాయించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా గద్దె రాగడి పరిధిలోని తొమ్మిదో వార్డు అమ్మ గార్డెన్ ఏరియాలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి వివేక్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. వార్డు ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని మున్సిపల్,ఆర్ అండ్ బీ అధికారులను మంత్రి ఆదేశించారు. వర్షాలం నేపథ్యంలో వార్డుల్లో పారిశుధ్యం,త్రాగునీటి,డ్రైనేజీ వంటి అంశాలపై నిత్యం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం అమృత్ 2.0 పథకంలో భాగంగా నిర్మాణం జరుగుతున్న వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించారు. వచ్చే ఏడాదికి పనులు పూర్తి చేసి ఇంటింటికి మంచి నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట మున్సిపల్,ఆర్ అండ్ బీ,ప్రభుత్వ అధికారులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

**కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం,కేసీఆర్ కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని విమర్శించారు. కన్నెపల్లి పంపు హౌస్ సందర్శనకు వచ్చిన కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. బ్యాక్ వాటర్ కారణంగా పంట పొలాలు నష్టపోయిన రైతులను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో 40 వేల ఎకరాల వరకు నష్టపోయిన రైతులకు అండగా నిలబడి నష్టపరిహారం చెల్లించామని మంత్రి గుర్తు చేశారు. ఇక మాజీ మంత్రి హరీష్ సైతం రివ్యూ మీటింగ్లో ప్రజా సమస్యలపై కాకుండా పుస్తకాలు,పెన్నుల కోసం మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు. ప్రస్తుతం సిద్దిపేట ప్రజలు ఓ అవగాహనకు వచ్చారని మంత్రి వివేక్ వాక్యానించారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ, బాబు జగ్జీవన్‌రామ్, ఆశయాలు సమాజానికి ఆదర్శం

## - మున్నూరు శ్రీకాంత్




చేవెళ్ల, జూలై 06 (విజన్ ఆంధ్ర): బాబు జగ్జీవన్‌రామ్ సామాజిక సమానత్వానికి, డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ జాతీయ సమైక్యతకు చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి అని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి, డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బిజెపి నాయకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... దేశ సమైక్యత, సామాజిక న్యాయం కోసం ఇద్దరు మహనీయులు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బొబ్బిలి కుమార్ గౌడ్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ చందిప్ప శ్రీనివాస్, బజరంగ్ దళ్ ప్రముఖ్ శివ, దాసరి కుమార్, ప్రసాద్ గౌడ్, ఆనంద్, జుట్టు మహేందర్, మనీష్, ప్రకాష్, మల్లేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటా కింద మండలానికి 50ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..

కుకునూరుపల్లి, జులై 06,విజన్ ఆంధ్ర :ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కుకునూరుపల్లి మండల పరిధిలోని గ్రామాలకు గజ్వేల్ ఎమ్మెల్యే కోటా కింద యాభై ఇండ్లు మంజూరయ్యాయి. అందులో తిప్పారం ఎనిమిది, రాయవరం ఏడు, వెంకటాపురం, బొబ్బాయిపల్లి, మంగోల్, చిన్నకిష్టాపూర్, ఎల్లాయిగూడెం గ్రామ పంచాయతీలకు ఐదు, మాత్ పల్లి కి నాలుగు, రామచంద్రపురం మూడు, కుకునూరుపల్లి, లకుడారం, ముద్దాపూర్ గ్రామ పంచాయతీలకు ఒక్కో ఇల్లు చొప్పున మంజూరు అయినట్లు కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## పూడిక తీత పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు...



బోధన్, జులై 06 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా బోధన్ పట్టణానికి సాగు, త్రాగునీరు అందించే కాలువ పూడికతీత పనులను పట్టణ కాంగ్రెస్ నాయకులు సోమవారం పరిశీలించారు. 10 సంవత్సరాల నుండి బడా పహాడ్, లక్ష్మాపూర్ ల నుండి బెల్లాల్ చెరువు వరకు వచ్చే 6కి.మీటర్లు కెనాల్ పూడిక తీత పనులు చేపడుతున్నారు. పరిశీలించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాము, మాజీ అధ్యక్షులు పాషా, యువజన అధ్యక్షులు తలారి నవీన్ తదితరులు ఉన్నారు.




# విద్యార్థుల సమక్షంలో ఘనంగా యువ నాయకుని జన్మదిన వేడుకలు

**- యువ నాయకులు చెన్నయ్య గారి చక్రపాణి**

మెదక్ /రేగోడ్ జూలై 06(విజన్ ఆంధ్ర ):రేగోడ్ మండల యువ నాయకులు చెన్నయ్య గారి చక్రపాణి జన్మదిన వేడుకలు మోడల్ స్కూల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో ఘనంగా జరిగాయి.వేడుకల్లో భాగంగా దాదాపుగా వెయ్యి మంది విద్యార్థులకి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులతో కలిసి సహాపంక్తి భోజనం చేసి వారి సమక్షంలోనే కేకు కట్ చేసి వారితో ఆనందాన్ని పంచుకుంటు జన్మదిన వేడుకలు నిర్వహించారు.యువ నాయకులు చక్రపాణి చూయించిన సేవ దృప్పదానికి పాఠశాల సిబ్బంది జ్ఞాపికని బహూకరించి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ , పాఠశాల సిబ్బంది ,ఎన్.ఎస్.యూ.ఐ మండల అధ్యక్షులు చెన్నైగారి ఉపేంద్ర,చక్రపాణి మిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ మరియు వీధిలైట్లు మోరీల మీద బ్లీచింగ్ చెల్లించడం దానిపై సమీక్ష సమావేశం...



లింగాల గణపురం జూన్ 6(విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అధ్యక్షుతన గ్రామ పంచాయతీ మీటింగ్ వర్షం కాలం కావున శానిటేషన్ మరియు వీధిలైట్లు మోరీల మీద బ్లీచింగ్ చెల్లించడం దానిపై సమీక్ష సమావేశం..ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డ్ మెంబర్స్ కొయ్యడ అనిల్,వేల్పుల శోభారాణి,గొరిగే సందీప్, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్,వంగ సతీష్, బండారి మమత అశోక్, బత్తిని వేణు, గొరిగే సాయిలు, కొమ్మరాజుల రేణుక కొమ్మరయ్య, తాండ్ర భరత్, కారాబర్ చెరుకు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

చౌటకూర్, జూలై 06 (విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండల కేంద్రంలో గ్రామాభివృద్ధికి మరో ముందడుగు పడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కింద మంజూరైన రూ.30 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ (సిమెంట్ కాంక్రీట్) రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఘనంగా ప్రారంభించారు.గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ రహదారి పూర్తయిన అనంతరం స్థానికులకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి కొనసాగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ చైర్మన్ సుభాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాంరెడ్డి, గ్రామ అధ్యక్షుడు వరకల రమేష్, మల్లికార్జున్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొని రోడ్డు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆకాంక్షించారు.



# రైతుల దారిని ఆక్రమిస్తున్నారంటూ డిప్యూటీ కలెక్టర్‌కు ఫిర్యాదు

**- ఎంపీఈ డిస్టిలరీ, వెంచర్**

**- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సరాపల్లి గ్రామ పాలకవర్గం డిమాండ్**

**- సర్వేపల్లి గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి**

చౌటకూర్ జూలై 06 (విజన్ ఆంధ్ర):– మండల పరిధిలోని పరిధిలోని చౌటకూర్ గ్రామ సమీపంలో ఉన్న ఎంపీఈ డిస్టిలరీతో పాటు గ్రామానికి ఆనుకుని అభివృద్ధి చేస్తున్న ఓ వెంచర్ యాజమాన్యం కలిసి, గత 50 సంవత్సరాలుగా రైతులు, గ్రామస్తులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఉపయోగిస్తున్న రహదారిని కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారని సరాపల్లి గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు ఆరోపించారు.ఈ మేరకు సోమవారం సంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించి, అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని, రైతుల రహదారిని యథాతథంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రంలో వారు పేర్కొన్న వివరాల ప్రకారం, ఎంపీఈ డిస్టిలరీ స్థాపించినప్పటి నుంచి పరిసర గ్రామాల రైతులు, గ్రామస్తులు కాలుష్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాజాగా కంపెనీ యాజమాన్యం, కొత్తగా ఏర్పాటు చేస్తున్న వెంచర్ నిర్వాహకులు మరియు కొందరు రాజకీయ నాయకుల సహకారంతో రైతులు దశాబ్దాలుగా వినియోగిస్తున్న రహదారిని ఆక్రమించి కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారని



ఆరోపించారు.ఈ విషయంపై గతంలో పలుమార్లు స్థానిక అధికారులకు, సంబంధిత యాజమాన్యానికి ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోయారు. ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు, గ్రామస్తులకు ఎంతో కీలకమైన ఈ రహదారి మూసివేస్తే పంట పొలాలకు రాకపోకలు తీవ్రంగా దెబ్బతింటాయని, వ్యవసాయ కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. అందువల్ల అక్రమంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్‌ను వెంటనే తొలగించి, సంబంధిత కంపెనీ యాజమాన్యంపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉత్తమ సహకార సంఘాలకు అవార్డులు

**- సహకార వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమం**

**- రైతులకు సహకార సంఘాల సేవలు మరింత చేరువ కావాలని పిలుపు**

కుత్బుల్లాపూర్, జూలై 6 (విజన్ ఆంధ్ర): రాష్ట్రవ్యాప్తంగా జూన్ 29 నుంచి జూలై 6 వరకు నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల సందర్భంగా వాసుదేవ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.వి.ఎన్. అన్నపూర్ణ, ఎండీ/జాయింట్ రిజిస్ట్రార్, టీజీసీయూ మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధిలో సభ్యుల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. సహకార చట్టాలు, నియమ నిబంధనలపై సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రైతులకు సహకార సంఘాల ద్వారా అందుతున్న రుణాలు, సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం 2025--26 సంవత్సరానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సహకార సంఘాలకు అవార్డులు అందజేసి



అభినందించారు. ఈ కార్యక్రమంలో సురేఖ రాణి, జాయింట్ రిజిస్ట్రార్, తెలంగాణ సహకార సంఘం, శ్రీ జి. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి, మేడ్చల్--మల్కాజిగిరి, శ్రీ టి. వెంకట్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్, వివిధ సహకార సంఘాల ఛైర్మన్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ ఆర్.ఎం.వి. ఆనంద్ రావు, సభ్యులు, సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 79 వినతులు

**ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి**

**ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు**

**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

కుత్బుల్లాపూర్, జూలై 6 (విజన్ ఆంధ్ర): జిల్లా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 79 వినతులు అందాయి. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో తమ సమస్యలను తీసుకొస్తున్నందున, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని అధికారులకు సూచించారు. అందిన వినతుల్లో అత్యధికంగా డీఆర్‌డీఏకు 18 దరఖాస్తులు అందగా, జిల్లా శాఖ (డి సెక్)కు 9,




ఎల్‌సీ విభాగానికి 7, తహసీల్దార్ కుత్బుల్లాపూర్‌కు 5, జిల్లా మహిళా సంక్షేమ శాఖకు 5, దుండిగల్ తహసీల్దార్ 4, ఆర్‌డీఓ మల్కాజిగిరికి 2, కీసర తహసీల్దార్ కు 2, షామీర్‌పేట్ తహసీల్దార్ కు 2 వినతులు అందాయి. మిగిలిన శాఖలకు ఒక్కో దరఖాస్తు చొప్పున అందినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 79 వినతులు నమోదు కాగా, వాటన్నింటినీ సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు ప్రారంభించారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.



# అర్హులైన ఓటర్లకు ఎస్ఐఆర్ లో నమోదు

కాటారం డివిజన్ ప్రతినిధి, జులై 6 (విజన్ ఆంధ్ర) : అర్హులైన ఓటర్లందరికి సమగ్ర ఓటర్ సర్వే కార్యక్రమంలో వారి పేర్లను నమోదు చేయడం జరుగుతుందని ఒడిపిలవంచ గ్రామ మాజీ సర్పంచ్ కోడి రవికుమార్, ఉపసర్పంచ్ మహేందర్ లు కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఒడిపిలవంచ గ్రామ పంచాయతీలో ఇంటింటికీ ఎస్ ఐ ఆర్ సర్వే నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి రవికుమార్, ఉప సర్పంచ్ ఇసునం మహేందర్, మూల నరోత్తం రెడ్డి తదితరులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ సర్వే చేపట్టారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా బూత్ లెవల్ ఆఫీసర్, ముస్కుల శ్రీలత బూత్ లెవల్ ఏజెంట్లతో సమన్వయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కోడి రవికుమార్, ఉప సర్పంచ్ మహేందర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలందరూ సహకరించి అవసరమైన వివరాలను అందించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్య పరిరక్షణకు అత్యంత కీలకమని పేర్కొన్నారు.

# ఫిర్యాదులను పెండింగులో పెట్టొద్దు

## జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) చంద్రారెడ్డి

రంగారెడ్డి ప్రతినిధి, జులై 6 (విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి ఫిర్యాదులను పెండింగులో పెట్టొద్దని జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) చంద్రారెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 36, ఇతర శాఖలకు 76, మొత్తం 112 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలి

## - సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి

భువనగిరి జూన్ 06(విజన్ ఆంధ్ర): చంద్రారెడ్డి డిమాండ్ గత 15 నెలల నుండి 104 ఉద్యోగులు వేతనాలు రాక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వేతనాలు సాధించుకోవడం కోసం ఈనెల 5 నుండి ఏ రోజైనా సమ్మెలోకి పోవచ్చని సిఐటి జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం రోజున జిల్లా ఆస్పత్రిలోని జి జి హెచ్ సూపరింటెండెంట్ అరుణ కుమారికి, జిల్లా కలెక్టరేట్ లో ఏవో అంజిరెడ్డికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గత 17 రోజుల క్రితం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ హైదరాబాద్, మెడికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ హైదరాబాద్, వైద్య విధాన పరిషత్ కళాశాల హైదరాబాద్ గార్లకు సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం మూలంగా విధిలేని పరిస్థితుల్లో ఈ వారంలో నిరవధిక సమ్మె లోకి వెళ్లనున్నారని అన్నారు. ఎఫ్ డి హెచ్ ఎస్ 104 ఎంప్లాయిస్ బకాయి వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో దశలవారీగా ఆందోళనలు నిర్వహించినప్పటికీ సమ్మె నోటీస్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం సమస్య పరిష్కరించలేదని అన్నారు. 104 ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏ హాది, ఎండి ముజిబ్, ఎస్ డి ముజీబ్ హైమద్, సునీల్, బి సుజిత్, ఎన్ రామకృష్ణ, జె రేవతి, వినయ్, జి శ్రీనివాస్, జయప్రకాశ్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి ఇల్లు, స్థలం దక్కే వరకు పోరాటం కొనసాగుతుంది: సీపీఐ

**-ఇందిరాపార్క్‌లో వామపక్షాల రాష్ట్రస్థాయి ధర్నాకు కుత్బుల్లాపూర్ నుంచి భారీగా తరలివచ్చిన సీపీఐ శ్రేణులు**

**-కుత్బుల్లాపూర్‌లో వేలాది నిరుపేదలకు గృహహక్కు కల్పించే వరకు ఉద్యమం**

**-ప్రజలను సమీకరించి జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం**

కుత్బుల్లాపూర్, జులై 6 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం, సొంత ఇల్లు లభించే వరకు తమ పోరాటం ఆగదని సీపీఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ స్పష్టం చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇప్పటికే స్థలాలు ఉన్న వారికి యాజమాన్య పట్టాలు అందించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇల్లు లేని వారికి ఇళ్లు, స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇస్తామని రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. పేదల గృహహక్కును నిర్లక్ష్యం చేసే ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వేలాది కుటుంబాలు ఇప్పటికీ సొంత ఇల్లు, ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. అలాంటి కుటుంబాలను సమీకరించి జిల్లావ్యాప్తంగా దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. పేదల గృహహక్కు కోసం ప్రభుత్వం తక్షణమే సమగ్ర కార్యాచరణ రూపొందించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలాలు, గృహ పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి, నాయకులు కృష్ణ, వెంకటేష్, బక్కరి మల్లేష్, నాగేష్, ఇమామ్, నరసయ్య, ముసలయ్య, యాదగిరి, కొండయ్య, యువజన నాయకులు కీర్తి, ప్రవీణ్, మహేష్, వంశీ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా

## --ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

భువనగిరి జూన్ 06(విజన్ ఆంధ్ర): కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలోని రాఘవేంద్ర కన్వెన్షన్ హాల్లో జరిగిన ఏఐటీయూసీ భువనగిరి మండల 5వ మహాసభకు ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని అన్నారు. పాలక వర్గాలు కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారాయని, అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు –అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక – వర్గం సిద్ధం కావాలన్నారు. 44 కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకు రావడం కార్మికులకు శాపంగా మారాయని అన్నారు. పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయని శ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. గతంలో కార్మిక చట్టాలు అత్యంత పదునుగా ఉండడంతో శ్రమకు తగిన రీతిలో కాకపోయినా కనీసం సగమైనా వేతనం లభించేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మికులు మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ౧ పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచడం వలన పేద మధ్య తరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీస వేతనం ప్రతి కార్మికునికి రూ26,000 ఇవ్వాలని, ఆటో, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సామల శోభన్ బాబు అధ్యక్షతన జరిగిన మహాసభలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, ఏఐటీయూసీ నాయకులు ముంతాజ్ బేగం, పల్లె శ్రీనివాస్, పిన్నం జగన్, గుర్రాల శ్రీనివాస్, మట్ట కుమార్, కొత్త కృష్ణ, దంతూరి జ్ఞానేశ్వర్, రాసాల భాస్కర్, ముదిగొండ బసవయ్య, కొలిపాక మల్లయ్య, పసాగల్ల శంకరయ్య, గొరిగే శంకరయ్య, మంద బాబు, ఖలీల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన వాసం శ్రీకాంత్‌కు ఎమ్మెల్యే పాయం ఆశీస్సులు

ఆళ్లపల్లి 6: (విజన్ ఆంధ్ర) : ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వాసం శ్రీకాంత్ ఆదివారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు వాసం శ్రీకాంత్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఆళ్లపల్లి మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిరంలో కోట్ల రూపాయల అవినీతి జరిగింది

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 6 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లలగడ్డ గ్రామంలో మీడియా బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వేలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ అయోధ్యలో రామ జన్మభూమి నిర్మాణం జరగాలని శిలాన్యాసం రాజీవ్ గాంధీ వేశారన్నారు. భారతదేశ ప్రజలు హిందువుల విశ్వాసం అయోధ్యలో రామ మందిరం కోసం ఎంతో మంది డొనేషన్లు ఇచ్చారని,అయోధ్య మందిరంలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని,దీనిని అయోధ్య ప్రజలు ముందుగానే గమనించారన్నారు.రాముని పేరు మీద,అక్షింతలు పేరు మీద ఓట్లు అడుక్కునే వీళ్ళకు అయోధ్యలో ఓడగొట్టారని,దీనిపై బీజేపీ స్పందించాలన్నారు.దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు.దేవుని పేరుని రాజకీయానికి వాడుకున్నారు,పెద్ద ఎత్తున డబ్బులు దొంగతనం చేసి అవినీతికి పాల్పడ్డారన్నారు.

**తెలంగాణ బీజేపీ నేతలు స్పందించాలి**

అయోధ్య ట్రస్ట్ ప్రధాని మోడీ, అమిత్ షా,అక్కడి ముఖ్యమంత్రికి సన్నిహితులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.హుండీలు కొల్లగొట్టారు,రాముని పేరు మీద దేశ వ్యాప్తంగా వసూలు చేసిన చందాలు ఎత్తుకొని పోయారన్నారు.ఇక్కడ ప్రతి ఊర్లో అక్షింతలు పంచి ఓట్లు అడిగారని,మీకు రామునికి వ్యతిరేకం కాదన్నారు.మేము శ్రీరాముడి కళ్యాణంలో పాల్గొంటాం,ఇల్లంతకుంట రామాలయంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ప్రారంభించిన బోజన కార్యక్రమం ఇప్పటికీ నడుస్తుందన్నారు.

రామాలయంపై బీజేపీ పెద్దలు స్పందించాలి,భక్తి పేరు మీద రాముని పేరు మీద రాజకీయాలు చేసే వారు మాట్లాడాలన్నారు.రామ జన్మభూమి అయోధ్య ఆలయంలో సొమ్ములు దొంగిలించడంపై హిందువులు అందరికీ అవమానం అన్నారు.మజ్లిస్ పేరు తీయంది కిషన్ రెడ్డి బతకడని కిషన్ రెడ్డి గెలవాలంటే మజ్లిస్ ను తిట్టాలి ఇది వారి రాజకీయాలన్నారు.

రాష్ట్రంలో ఓటరు సవరణ ప్రక్రియ జరుగుతుంది

ఓటరు సవరణ ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైందని ప్రతి ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాలు చేరాయని, బిఎల్ఎ, బిఎల్వోలతో సమన్వయం చేసుకుంటూ అర్హత కలిగిన ఒక ఓటు కూడా మిస్ కాకుండా చూడాలన్నారు.

నేను స్వయంగా ఏడు మండలాలు ప్రత్యక్షంగా తిరిగాను,మా పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చామన్నారు.హైదరాబాద్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో సర్ పై ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిందని,ఓటరు సవరణ ప్రక్రియ విజయవంతంగా జరగాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండిలక్ష్మి వైస్ చైర్మన్ పద్మ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు కాంగ్రెస్ నాయకులు అక్కు శ్రీనివాస్ వెన్నరాజు వెల్దండి వెంకటరమణ బూరుగు క్రిష్ణస్వామి లావుడియా వీరన్న నాయక్ జిల్లాల గడ్డ సర్పంచ్ లావుడియా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ మను చౌదరి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 6 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ మాలతి లతో కలిసి అదనపు కలెక్టరు (79) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ, ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా



తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

## – సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

## – ఇబ్రహీంపట్నంలో ఎస్ వీ పాన్ మహల్ ప్రారంభం

ఇబ్రహీంపట్నం, జూలై 6 (విజన్ ఆంధ్ర ) : యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ పగడాల యాదయ్య అన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఎస్.కె.మార్ట్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం.2లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఎస్ వి పాన్ మహల్" ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ పగడాల యాదయ్య రిబ్బన్ కటింగ్ చేసి షాపును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార రంగంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కష్టపడి పనిచేస్తే వ్యాపార రంగంలో మంచి విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభమైన ఎస్ వి పాన్ మహల్ వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతూ, ప్రజల ఆదరణ పొందాలని శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వయం కృషితో ఎదిగి, నలుగురికీ ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం నిర్వహకులు ముఖ్య అతిథిగా




హాజరైన నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామేల్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సిహెచ్.బుగ్గరాములు, పురుషోత్తం, నాయకులు రవీంద్ర, విజయ్, గోపాలకృష్ణ, శేఖర్, షాపు యజమానులు నాగటి వరుణ్ -- శీతల్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 'చేంజ్ టు లెగసీ' థీమ్‌తో దక్షిణ భారతదేశ అతిపెద్ద CSR సమ్మిట్:

## హాజరుకానున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి,జూలై 6(విజన్ ఆంధ్ర) దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'జూ= సమ్మిట్ 2026' నిర్వహణకు వేదిక సిద్ధమైంది. 'చేంజ్ టు లెగసీ' అనే ప్రధాన ఇతివృత్తంతో జరగనున్న ఈ సమ్మిట్‌కు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డిని సమ్మిట్ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

ఈ భారీ సదస్సు జూలై 25, 2026న హైదరాబాద్, గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ వేదికగా జరగనుంది. సమాజంలో శాశ్వతమైన మార్పును తీసుకువచ్చే దిశగా వినూత్న ఆలోచనలు, భాగస్వామ్యాలు మరియు సామాజిక ప్రభావాన్ని పెంచే అంశాలపై ఈ వేదికపై సమగ్ర చర్చ జరగనుంది.

'విద్య'పై కీలక ప్రసంగం:

సమ్మిట్ ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి అంగీకరించారు. అంతేకాకుండా, 'విద్య' అనే అంశంపై ఆయన ముఖ్య వక్తగా (రాజూముఎవతీ) ప్రసంగించనున్నారు. విద్య ద్వారా సమాజ రూపాంతరం, యువత సాధికారత, మరియు ప్రభుత్వం–కార్పొరేట్–స్వచ్ఛంద సంస్థల సమిష్టి భాగస్వామ్యంతో విద్యా రంగంలో తీసుకురాగల దీర్ఘకాలిక మార్పులపై తన ఆలోచనలను ఆయన పంచుకోనున్నారు.

అనేక రంగాల దిగ్గజాల భాగస్వామ్యం:

ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా సుమారు 300 మంది కార్పొరేట్



దిగ్గజాలు, 1,200కు పైగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జూ= నిపుణులు, విద్యావేత్తలు మరియు ప్రభుత్వ ప్రముఖులు హాజరుకానున్నారు. సామాజిక అభివృద్ధికి అవసరమైన కొత్త భాగస్వామ్యాలను నెలకొల్పడంలో ఈ సమ్మిట్ కీలక పాత్ర పోషించనుంది. ఈ సమావేశంలో 'సౌత్ ఇండియాస్ లార్జెస్ట్ జూ= సమ్మిట్' మేనేజింగ్ డైరెక్టర్ వినిల్ రెడ్డి అడుదొడ్ల, సమ్మిట్ నిర్వహణ బృంద సభ్యులు జతిన్ జహంగీర్ మరియు రాజేశ్వర్ రెడ్డి మట్టా పాల్గొన్నారు. వారు ఎమ్మెల్యేకు సమ్మిట్ లక్ష్యాలను వివరించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన తోడ్పాటుపై కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రభుత్వ వ్యవస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, 'చేంజ్ టు లెగసీ' నినాదంతో బలమైన సామాజిక మార్పును సృష్టించడమే ఈ సమ్మిట్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# అదనపు కలక్టర్ శ్రీజ కు అంగన్వాడీ టీచర్ పద్మావతి వినతి

సత్తుపల్లి/వేంసూరు, జూలై 06 (విజన్ ఆంధ్ర) సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో గల రికార్డులో గతేడాది కులగణన సర్వే చేసిన మండల పరిధిలోని కందుకూరు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ దార్ల పద్మావతి కు రావాల్సిన పారితోషకం 16 వేలు జమ అయినట్లు ఉంది కానీ పద్మావతి బ్యాంక్ ఖాతాలో జమ కాలేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మీడియాకు వెల్లడించారు. ఇ ట్టి విషయమై మల్లూరు శనివారం జూలై 04 వ తేదీన మండల గణాంకాల అధికారి సంపత్ కుమార్ ను చరవాణి ద్వారా అడగగా మా రికార్డులో ఆమెకు పారితోషకం జమ అయినట్లు ఉంది ఆమె ఇచ్చిన బ్యాంక్ ఖాతా వివరాలు సరిగ్గానే ఉన్నాయి నాకు బ్యాంక్ స్టేట్ మెంట్ కూడా పద్మావతి చూపించింది కానీ పారితోషకం అట్టి ఖాతాలో జమ కాలే అట్టి విషయాన్ని నిర్ధారించి జిల్లా సిపిఓ కి సమాచారం ఇచ్చామని వారి నుండి తిరిగి సమాధానం రాలేదని తెలిపారు. అట్టి సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం ఖమ్మం ఐడిఓసి లోని ప్రజావాణి కార్యక్రమంలో పద్మావతి సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పిన్నిశీటి రమ్య ఆధ్వర్యంలో అదనపు జిల్లా కలెక్టర్ శ్రీజ కు వినతిపత్రం ఇచ్చి వివరించారు. శ్రీజ స్పందించి జిల్లా సిపిఓ ను తక్షణమే పరిష్కారం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలా కొందరివి మంజూరు అయి ఆర్ బి ఐ వద్ద పెండింగ్ లో ఉన్నాయని త్వరలో విడుదల అవుతాయని హామీ ఇచ్చారు. అనంతరం ఇదే విషయం వేంసూరు మండల గణాంకాల అధికారి సంపత్ కుమార్ అడిగినప్పుడు చెప్పి ఉంటే ఇక్కడి వరకు ప్రయాస పడి వచ్చే వారిమీ కాదు కదా అని మల్లూరు చంద్రశేఖర్ ప్రశ్నించగా అసలు నన్ను మీ మండల గణాంకాల అధికారి అడగలేదు అని తెలపడం ఆశ్చర్యానికి గురి చేసింది. అన్నారు

# వృద్ధులకు పెన్షన్లు అందజేయాలి

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం

చర్ల ,జూలై 6 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు మండిపడ్డారు, ఐదు దశాబ్దాలు దాటిన వృద్ధులకు ఆసరా పెన్షన్లు అందించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఐదు దశాబ్దాలు నిండిన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో, ప్రజలు ఎన్నో ఆశలతో మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ, వేల రూపాయలు ఖర్చు చేసి దరఖాస్తులు సమర్పించుకున్నారని తెలిపారు, లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటికీ వారికి పెన్షన్లు అందకపోవడంతో ప్రజలు నిరాశలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు, కేవలం ప్రజల నుంచి దరఖాస్తుల రూపంలో ఆదాయం పొందేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు,

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని తాతారావు ఆరోపించారు



జూన్ నెలలోనే రెండు లక్షల యాభై వేల రూపాయల సహాయం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం, జూలై దాటినా ఆ హామీని నెరవేర్చలేదని చెప్పారు, గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో నలభై లక్షల మందికి ఆసరా పెన్షన్లు అందించి, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడి కార్మికులు, వృద్ధులకు భరోసా కల్పించారని గుర్తుచేశారు, అప్పట్లో అందించిన పెన్షన్లు మరియు ఉచిత బియ్యం పథకాలు నిరుపేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చాయని, కొడుకులపై ఆధారపడకుండా జీవించేలా చేశాయని అన్నారు,

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే నాలుగు వేల రూపాయల పెన్షన్ విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125 జయంతి సందర్భంగా పిఎచ్ సి.లో పండ్లు, బ్రెడ్స్ పంపిణి చేసిన

## రాష్ట్ర బిజేపి కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి

అయిజ జూలై 06(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం కేంద్రంలో ని పిఎచ్ సి. శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125 జయంతి సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు

రాష్ట్ర బిజేపి కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఇచ్చిన నినాదం--- ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానమంత్రులు చెల్లదని నినదించారని అన్నారు.

నెహ్రూ క్యాబినెట్ నుండి శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందని,హిందూ మైనారిటీల భద్రతను నిర్ధారించడానికి అప్పటి ప్రధానిపై ఒత్తిడి తెచ్చారు. అయితే నెహ్రూ విధానం దీనికి భిన్నంగా ఉంది. ఆయన దౌత్యపరమైన చర్చలకే మొగ్గు చూపారు. ఈ విధంగా, ముఖర్జీ జాతీయ భద్రతకు, సంస్కృతి రక్షణకు ప్రాధాన్యత ఇవ్వగా, నెహ్రూ అంతర్జాతీయ దౌత్యానికి ప్రాధాన్యత ఇవ్వడంతో ఇద్దరి మధ్య మొదటి పెద్ద సిద్ధాంతపరమైన వ్యత్యాసం స్పష్టమైందని తెలిపారు. 1947లో, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వతంత్ర సంస్థానాలు భారతదేశంలో విలీనం కావాల్సిన సమయంలో, జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక నిబంధనలను కల్పించారు. ఇది తర్వాత ఆర్టికల్ 370గా రూపం దాల్చింది. నెహ్రూ ఆర్టికల్ 370 ద్వారా కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా ఇచ్చి, దానిని భారతదేశంలోని మిగిలిన భాగాల కంటే భిన్నంగా చూశారు. కానీ ముఖర్జీ దీనిని దేశ సమగ్రతకు జరిగిన పెద్ద దెబ్బగా భావించారు అని అన్నారు.

అనంతరం అయిజ దళితకాలనీ లో ఉన్న మాజీ ఉప ప్రధాని బాబుజగజ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి కార్యక్రమం పాల్గొన్ని వారికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు నరసింహ,నాయకులు మాదన్న,కంపాటి భగత్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,తూముకుంట అంజి,లక్ష్మణ్ గౌడ్, భీమన్న, ఖుషీ,శ్రీకాంత్, వర్మచారి తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి ఫైళ్లు పెండింగ్‌లో పెడితే ఎలా?

## - ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు
## - డివిజన్ స్థాయిలో పరిష్కరించగల ఒక్కఫైల్ కూడా పెండింగ్‌లో ఉండొద్దు
## - రెవెన్యూ, అటవీ అధికారులపై మంత్రి జూపల్లి ఆగ్రహం
## - కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ.. 16 అంశాలపై సమీక్ష

కొల్లాపూర్, జూలై 6:(విజన్ ఆంధ్ర) : ప్రజలు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే.. అధికారులు ఫైళ్లను పెండింగ్‌లో పెడితే ఎలా? ఒక టేబుల్ నుంచి మరో టేబుల్‌కు ఫైళ్లను పంపించడం పరిపాలన కాదు. ప్రజల సమస్యలకు చట్టబద్ధమైన, శాశ్వత పరిష్కారం చూపడమే పరిపాలన" అని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అనవసరంగా ఫైళ్లను పెండింగ్‌లో ఉంచితే సహించేది లేదని హెచ్చరించారు.

కొల్లాపూర్ నియోజకవర్గంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ, అటవీ, భూ సమస్యలపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్డీఓ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఒరిజినల్ ఫైళ్లు, నోట్ ఫైళ్లు, సంబంధిత రికార్డులను తెప్పించి ఒక్కో అంశాన్ని స్వయంగా పరిశీలించారు. ఫైళ్లు ఏ దశలో ఉన్నాయి? ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి? ఎవరి వద్ద ఆగిపోయాయి? పరిష్కారానికి ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు? అంటూ సంబంధిత అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు.

గతంలో పలుమార్లు సమీక్షలు నిర్వహించి ఆదేశాలు ఇచ్చినా అనేక అంశాలు ఇప్పటికీ అదే దశలో ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఒక ఫైల్ మీ వద్దకు వస్తే మరో అధికారికి పంపించి చేతులు దులుపుకోవడం కాదు. క్షుణ్ణంగా పరిశీలించి చట్టబద్ధమైన పరిష్కారం చూపాలి" అని స్పష్టం చేశారు.

### 16 అంశాలపై క్షుణ్ణంగా ఆరా

ముక్కిడిగుండం, సోమశిల, రామాపురం, ఎల్లూరు, జటప్రోలు, గోపాలపురం శివారు, సింగోటం, కొల్లాపూర్, చింతలపల్లి, సోమశిల రోడ్డు, చౌటబెట్ల శివారుకు సంబంధించిన పోడు పట్టాలు, ఆర్ఓఎఫ్ఆర్, రెవెన్యూ--అటవీ భూ వివాదాలు, జాయింట్ సర్వేలు, పట్టాదారు హక్కులు, లావోని పట్టాలు, భూ రికార్డుల సవరణ, ఫోడి సర్వే, పీఓటీ రెగ్యులరైజేషన్, భూభారతి, వ్యవసాయ మార్కెట్ యార్డు, హార్టికల్చర్ పాలిటెక్నిక్, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 16 అంశాలపై మంత్రి సమీక్షించారు.

### అర్జిదారులను పిలిపించి.. అక్కడికక్కడే నిర్ణయం

ప్రతి అంశానికి సంబంధించిన అర్జిదారులను పిలిపించి, గ్రామ పాలన అధికారి (జీపీఓ) నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, సర్వే అధికారులు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది వరకు సంబంధిత అధికారులందరూ ఒకేచోట కూర్చొని సమస్యలను పరిశీలించాలని ఆదేశించారు. ఎవరి స్థాయిలో ఏ నివేదిక ఇవ్వాలి? ఎవరు ఏ చర్య తీసుకోవాలి? అనే విషయాలను అక్కడికక్కడే నిర్ణయించి రికార్డు చేయాలని సూచించారు.

"డివిజన్ స్థాయిలో పరిష్కరించగల ఒక్క ఫైల్ కూడా పెండింగ్‌లో ఉండకూడదు. నివేదికలను నమోదు చేసి ఫైళ్లను వెంటనే పరిష్కరించాలి. కలెక్టర్ స్థాయిలో నిర్ణయం అవసరమైన అంశాలకు పూర్తి ప్రతిపాదనలు, రికార్డులతో ఈరోజే పంపాలి. అనవసరంగా ఫైళ్లను పెండింగ్‌లో ఉంచితే సహించను" అని హెచ్చరించారు.

### ప్రతి ఫైల్‌కు కార్యాచరణ.. గడువు

ప్రతి ఫైల్ ఏ దశలో ఉంది? ఎందుకు పెండింగ్‌లో ఉంది? ఏ అధికారి వద్ద ఉంది? తదుపరి ఎవరు ఏ చర్య తీసుకోవాలి? ఎంత గడువులో పరిష్కరించాలి? అనే వివరాలతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

క్యాంపు కార్యాలయం నుంచి వచ్చే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని సూచించారు. క్షుణ్ణంగా విచారణ జరిపేందుకు కొంత సమయం తీసుకున్నా అభ్యంతరం లేదని, ఫైళ్లను మాత్రం అనవసరంగా పెండింగ్‌లో ఉంచొద్దని స్పష్టం చేశారు. ప్రజలు మళ్లీ అదే సమస్యతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా దీర్ఘకాలిక సమస్యలకు చట్టబద్ధమైన, శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు.

# పెంట్లవెల్లిలో నూతన బస్టాండ్ షెల్టర్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్



### అభివృద్ధి హామీలు నిజం చేస్తూ ముందుకు సాగుతం

కొల్లాపూర్, జూలై 6 (విజన్-ఆంధ్ర): పెంట్లవెల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ మారుపాకుల చిట్టెమ్మ సురేందర్ గౌడ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు వేగానికి సంబంధించిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. గత నాయకులు ఏర్పాటు చేయని పాత బస్టాండ్ వద్ద నూతన బస్ షెల్టర్ను గ్రామపంచాయితీ నిధులైన రూ. 2 లక్షలతో గ్రామ ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసి సోమవారం గ్రామ వార్డు మెంబర్ల ఉప సర్పంచ్ సమక్షంలో పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ ప్రజల సౌకర్యం కోసం నూతన బస్టాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని వాగ్దానం చేసాను అని. అదే సూచనతో గ్రామ వార్డు మెంబర్ల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ప్రాజెక్ట్ ను రూపొందించి అమలు చేశాం అని" ఆమె తెలియజేసారు, స్మశాన వాటికలో ఒక సెంటర్ను ఏర్పాటు చేయమని చెప్పారని అది కూడా త్వరలో చేయబోతున్నామని, గ్రామంలో ఇప్పటివరకు ఏడు ఐమాక్స్ లైట్లను నిర్మించామని, ఎస్సీ కాలనీలో ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చుప్పాలని దిశగా బోర్ పైప్ లైన్ ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నామని , ఇంకా గ్రామంలో గ్రామ ఉప సర్పంచి వార్డ్ మెంబర్ల గ్రామ మాజీ తాజా ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తూ ముందుకు అడుగులు వేస్తామని ఆమె తెలిపారు. అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాల పనులు కూడా ప్రారంభిస్తున్నామని. మేము చేస్తున్న గ్రామ అభివృద్ధిని కొందరు నాయకులు రాజకీయంగా అడ్డుపడుతున్నారని అయిన ఎవ్వరు ఎన్ని అడ్డంకులివేసిన గ్రామ అభివృద్ధి కోసమే నిరంతరం పాటు పడతామని ఆమె తేల్చి చెప్పేశారు. గ్రామ సర్పంచిగా పెంట్లవెల్లి గ్రామ ప్రజలు నన్ను 1580 పై చిలుకు ఓట్ల మెజార్టీతో గెలిపించారని, వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీపీ రాజేష్, బిఆర్ఎస్ నాయకులు సురేందర్ గౌడ్, హనుమంతు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ, పెంట్లవెల్లి గ్రామ అభివృద్ధి కోసం మేము అందరం అన్ని పార్టీలను పక్కన పెట్టి గ్రామ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని వాళ్లు అన్నారు .వారు చెప్పినదానితో, అవసరమైతే గ్రామ అభివృద్ధి పనులపై ఎవరైనా కుట్రలు చేస్తే చర్యలతో వాటిని ఎదుర్కొంటామని, సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం ద్వారా గ్రామాన్ని ముందుకు తీసుకెళతామని అవధేయం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే అభయహస్తం ద్వారా ఆర్థిక సాయం

గోపాలపేట జూలై 6(విజన్ ఆంధ్ర): గోపాల్ పేట్ మండలం కేంద్రంలోని హరిజనవాడ కు చెందిన ఎర్రనగుల బండి రాములు (55) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయాన్ని గ్రామ 1వ వార్డు మెంబర్ బ్యాదరి శాంతయ్య,మాజీ సర్పంచ్, ఉమ్మడి గోపాల్ పేట మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద సత్యశీల రెడ్డి తెలుపగ వారు స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే తక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి ?5000/- రూపాయలు ఆర్థిక సాయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివన్న, కేతేపల్లి వెంకటయ్య, జోగు రమేష్, కవెల రాములు, వార్డ్ మెంబర్ సురేష్, కర్రోళ్ల శ్రీరాములు, కొంకాలి వెంకటేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బుగ్గపాడు, రుద్రాక్షపల్లి కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మట్టా దంపతులు

సత్తుపల్లి, జూలై 0 6( విజన్ ఆంధ్ర) సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం భారీగా జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై బుగ్గపాడు, రుద్రాక్షపల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలను ప్రకటించి సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ బుగ్గపాడు గ్రామ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా నూతన గ్రామ కమిటీలు కృషి చేయాలని సూచించారు. గ్రామస్థులతో సమన్వయం పెంచుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బుగ్గపాడు ఫుడ్ పార్కులో స్థానిక యువతకు టెక్నికల్, నాన్-టెక్నికల్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, నాయకుడికి అండగా ఉంటామని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. సమావేశంలో బుగ్గపాడు, రుద్రాక్షపల్లి గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యలపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి గ్రామస్తులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై మట్టా దంపతులకు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఎమ్మెల్యేతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల లబ్ధి పొందుతున్నామని, పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, బుగ్గపాడు కాంగ్రెస్ అధ్యక్షుడు పర్స రాఘవరావు, గోపాలరావు, రవీంద్రబాబు, కిసర రాంబాబు, రుద్రాక్షపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నమనేని దామోదర్‌రావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి హలవత్ అర్జున్, సర్పంచ్ పాయం నాగేంద్రబాబు, ఉపసర్పంచ్ భూపతిరెడ్డి, బత్తుల భరత్ కుమార్, నిర్మల, కొరసా వసంతరావు, సారా రవి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో నిరంతర శ్రమజీవి

### - ఘనంగా లయన్ నీలి ప్రకాష్ జన్మదిన వేడుకలు



చర్ల, జూలై 6 (విజన్ ఆంధ్ర): మండలంలో తన సేవా కార్యక్రమాలతో ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న మీకోసం మేమున్నాం కమిటీ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద ప్రత్యేక వేడుకలను నిర్వహించారు,

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు కేక్ కట్ చేసి, నీలి ప్రకాష్‌కు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంలోనూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దాతల సహకారంతో తక్షణ సాయం అందించడంలోనూ నీలి ప్రకాష్ చూపే చొరవ అభినందనీయమని వారు కొనియాడారు, వరదల సమయంలో చర్ల మండల ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచిన నీలి ప్రకాష్ సమాజ సేవా తత్పరుడు గా అభిమానులు జన్మదిన వేడుక జరిపించారు. జాతీయ సేవా అవార్డుతో పాటు డాక్టరేట్ గౌరవాన్ని అందుకున్న నీలి ప్రకాష్, నిస్వార్థంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని జరగాలని, ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ ప్రజలకు సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, సన్నిహితులు, మరియు సేవాభావం కలిగిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు నాటి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి భేష్

### - చర్ల లో ఘనంగా జన్మదిన వేడుకలు

### - ఏజెన్సీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన కలెక్టర్ గా ఖ్యాతి




చర్ల, జూలై 6 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ప్రాంత అభివృద్ధిలో విశేష కృషి చేసిన నాటి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జన్మదిన వేడుకలను స్థానిక జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైనటువంటి చర్ల మండల ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం అనుదీప్ దురిశెట్టి చేసిన సేవలను కొనియాడారు, మారుమూల ప్రాంతమైన చర్లలో వైద్య సేవలు మెరుగుపర్చడంలో ఆయన చూపిన చొరవ ఎంతో గొప్పదని, ఆయన నిబద్ధత నేటి అధికారులకు ఆదర్శమని పేర్కొన్నారు, ప్రధానంగా చర్ల ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో మరియు అత్యవసర సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా అంబులెన్స్ సదుపాయాన్ని కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు, ఆయన హయాంలో జరిగిన ఈ అభివృద్ధి పనులు నేటికీ ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని జర్నలిస్టులు అభినందించారు

ఈ వేడుకల అనంతరం ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగులకు జర్నలిస్టులు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు, ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ బురుగడ్డ సాయి వర్ధన్, డాక్టర్ రాంప్రసాద్ లతో పాటు సీనియర్ రిపోర్టర్ జవ్వాది మురళి, బొబ్బిళ్ళపాటి రవికిరణ్, ధోని, జి.లక్ష్మణ్ కుమార్, కిషోర్, వినోద్, ఎం.ఎల్.ఎన్.రెడ్డి, రాజేష్, శ్రావణ్, సాగర్ తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# రాజాపూర్ దుందుభి వాగులో ఇసుక దోపిడీ రాజ్యం

జడ్చర్ల,జులై 06,(విజన్ ఆంధ్ర): రాజపూర్ దుందుభి వాగు గుండె కోతకు గురవుతోంది. పట్టపగలే ఇసుక మాఫియా యథేచ్ఛగా రెచ్చిపోతోంది. రాజాపూర్, ముదిరెడ్డిపల్లి, రాయపల్లి, చెన్నావెల్లి, కూచర్కల్ గ్రామాల పరిధిలో వాగును జల్లెడ పడుతున్నారు. దుందుభి వాగు స్థలానికి వెళ్తే కనిపించిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. జేసీబీల గర్జన, పంపుల హోరు, పగలు ట్రాక్టర్లు- రాత్రి టిప్పర్ల బారులు.. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను తవ్వి, ఫిల్టర్ చేసి తరలిస్తున్నారు. మమ్మల్ని ఆపేదెవరు.? అన్న ధీమాతో మాఫియా చెలరేగిపోతోంది. అధికారులకు నెలనెలా మామూళ్లు ముడుతున్నాయ్. అందుకే అటువైపే చూడరు అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలతో వాగు పరిసరాల్లో భూమి కుంగిపోతోంది. బోర్లు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు పాతాళానికి పడిపోతున్నాయి. ఇసుకతో పాటు మా బతుకుల్నీ తోడేస్తున్నారు. రేపు పొలాలకు నీళ్లెక్కడి నుంచి తెచ్చుకోవాలి.? అని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. వ్యవసాయం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కళ్లు తెరవాలని, అక్రమ తవ్వకాలను వెంటనే అడ్డుకొని దుందుభి వాగును కాపాడాలని వివిధ గ్రామాల రైతులు,ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి

– ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, జూలై 06, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధికి సమగ్రమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని దేవాదాయ శాఖ కమీషనర్ కార్యాలయంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్, జీడికల్, నవాబ్ పేట, మల్లికుదుర్ల ఆలయాల అభివృద్ధి పై కమీషనర్ హనుమంత రావుతో కలిసి దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్లు, ఈఈ, ఈవోలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయాల సమగ్ర అభివృద్ధికి వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ఆర్.జే.సి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారుల బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మాస్టర్ ప్లాన్ లో భక్తుల అవసరలకు అనుగుణంగా అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. దేవాలయాల భూముల ఆక్రమణలు తొలగించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ లోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం ఆక్రమణలకు గురైన భూమిలో ఉన్న ఇళ్లు, షాపులను తొలగించాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి 2కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ఈశన్యంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం, కల్యాణ మండపం అభివృద్ధి, పాకశాల, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట, కాటేజెస్, ఈవో కార్యాలయం, టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అలాగే గుట్ట ముందు భాగంలో ఉన్న ఆక్రమనలను తొలగించాలని సూచించారు. చిల్పూర్ ఆలయ అభివృద్ధికి 10కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. జీడికల్ శ్రీ సీత రామచంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో పచ్చదనం కోసం మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు. నవాబ్ పేట ఆలయ అభివృద్ధికి 3కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. మల్లికుదుర్ల గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం సిజీఎఫ్ నిధుల ద్వారా మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అలాగే భక్తుల విరాళాలతో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు, ఆలయ కమిటీ చైర్మన్లు, పొట్లపల్లి శ్రీధర్ రావు, నీల నర్సింహులు, ఏలే మూర్తి, ఈఈలు, ఈవోలు, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు దేశ సమైక్యతకు స్ఫూర్తి: బీజేపీ నేతలు



మహబూబ్‌నగర్ అర్బన్ జూలై 6 (విజన్ ఆంధ్ర) : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, అఖండ భారతావని కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.
బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత, దేశభక్తి కోసం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన జాతీయవాద భావజాలం, ప్రజాసేవ పట్ల చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల నియమితులైన బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మిట్టేమిది నాగరాజు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్‌లను జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అచ్చగట్ల అంజయ్య, సుబ్రహ్మణ్యం, కొండా బుచ్చిరెడ్డి, పడాకుల సత్యం, కార్పొరేటర్ హరికృష్ణ, గోపాల్ కిషన్ రావు, గుబ్బ భరత్ కుమార్, శ్రీశైలం, దోమ లక్ష్మీనారాయణ, గోవింద్ నాయక్, మిట్టేమిది నాగరాజు, ఎడ్ల కృష్ణయ్య, సంపత్, విజయ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులపై పట్టు కోల్పోయిన మండల అధికారులు

- మామూళ్ల ముసుగులో రైతుల ను నట్టేట ముంచుతున్న ఫర్టిలైజర్లు
- ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి బ్లాక్ మార్కెట్ దందాలు
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఫర్టిలైజర్స్ యూనియన్ మామూళ్ల లేఖ బహిర్గతం

తొర్రూర్ జూలై 6 (విజన్ ఆంధ్ర) : తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ వారు ఒక యూనియన్ గా ఏర్పడి తొర్రూర్ లో వ్యవసాయ శాఖ అధికారులను మామూళ్లతో మచ్చిక చేసుకుని రైతులను నట్టేట ముంచుతున్నారు. మామూలు ఇచ్చిన లేఖ బహిర్గతంతో రైతు వేదికలో ఏవో ఫెర్టిలైజర్స్ యూనియన్,సభ్యులునడుమ విలేకరుల ముందు వాదనలు ప్రతి వాదనలు జరగడంతో ఏవో నాకు సంబంధం లేదని అనడం చర్చనీయాంశంగా మారింది. ఫెర్టిలైజర్స్ యూనియన్ సభ్యులు ఎవరికి ఎంత ముట్ట చెప్పినది తేటతెల్ల బహిర్గతం. తొర్రూర్ లో నకిలీ వరి విత్తనాలు అమ్మడంతో అవి, మొలకెత్తక పోవడంతో చర్లపాలెం రైతులు షాప్ ముందు ధర్నా చేసి సదరు షాప్ పై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం జరిగేలా వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు న్యాయం చేయాలని మండల శాఖ అధికారుల మీద నమ్మకం లేదనీ విలేకరుల ముందు సదరు రైతులు తమ గోడునువిన్నవించుతున్నారు. కె ఎం ఎం వరుణ్16 38 కంపెనీ బ్రాండ్ పై 15 ఎకరాలకు సరిపోను విత్తనాలను తొరూర్ ఫర్టిలైజర్ షాప్ లో కొనుగోలు చేశామని అవి ఆశించిన రీతిలో మొలకత్తక పోవడంతో తీవ్ర నష్టం వచ్చిందని పర్టిలైజర్స్ షాప్ యజమానులు లాభాలకు ఆశపడి నకిలీ విత్తనాలను అమ్ముతున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు జరిగిన నష్టాన్ని ఇప్పించాలని ప్రభుత్వాధికారులను కోరారు. జిల్లా శాఖ అధికారుల చర్యల కోసం ఎదురుచూస్తామని అన్నారు.



## వెల్దండ ఇన్చార్జ్ ఎంపిఓగా ఎ.గిరి గౌడ్



వెల్దండ జులై 06 (విజన్ ఆంధ్ర) : వెల్దండ మండల ఇన్చార్జ్ ఎంపీవోగా ఎ.గిరి గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపిఓగా పనిచేస్తున్న లక్ష్మణ్ రాథోడ్ ఎంపీడీవోగా పదోన్నతి వచ్చి మహబూబ్నగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వెల్దండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గిరి గౌడ్ అదనంగా ఎంపీఓగా ఇంచార్జ్ బాధ్యతను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా ఉంటానని తెలిపారు.

# శంభీపూర్ రాజును పరామర్శించిన హరీశ్ రావు  మహిపాల్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 6 (విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లాలోని కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును సోమవారం పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు పరామర్శించారు. మాజీ మంత్రి హరీశ్ రావు శంభీపూర్‌లోని రాజు నివాసానికి వెళ్లి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కూడా శంభీపూర్ రాజు నివాసానికి చేరుకుని పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకుని, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు శంభీపూర్ రాజును కలిసి పరామర్శించి సంఘీభావం తెలిపారు.

# జాతీయవాద సిద్ధాంతకర్త - గొప్ప మేధావి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ

**- రంగారెడ్డి జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ.**

**- నందిగామలో ఘనంగా డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు.**

**- మేర యువ భారత్ (మై భారత్)ఆధ్వర్యంలో కార్యక్రమం**

నందిగామ:జులై 06(విజన్ ఆంధ్ర న్యూస్): జాతీయవాద సిద్ధాంతకర్త – గొప్ప మేధావి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని రంగారెడ్డి జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ అన్నారు.జాతీయవాద సిద్ధాంతకర్త,గొప్ప మేధావి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీలో మేర యువ భారత్ (మై భారత్) రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో దాసరి శ్రీశైలం యాదవ్ నేతృత్వంలో నిర్వహించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలకు రంగారెడ్డి జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,స్థానిక ఎస్ఐ దేవరాజ్ లు ముఖ్యాతిధులుగా హాజరై డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.విద్యార్థులను ప్రోత్సహిస్తూ దేశభక్తిని,జాతీయ భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎస్ఐ దేవరాజు విద్యార్థులతో మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేపల్లి కుమారస్వామి గౌడ్, షాద్ నగర్ ఎఎంసి డైరెక్టర్ చాకలి నర్సింహ, స్థానిక ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ పంచాయతీ కార్యదర్శి రాజు,వార్డుసభ్యులు, యువమోర్చ నాయకుడు అగ్గి ప్రవీణ్ గౌడ్,మై భారత్ వాలంటీర్లు శ్రీను,కుమార్,అనీల్,అఖిల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు,యువత తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# అంగన్వాడి సెంటర్‌లో అన్నప్రాసన కార్యక్రమం

లింగాల గణపురం జూన్ 6 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కల్లెం 1 సెంటర్ అంగన్‌వాడీ కేంద్రం (సూపెఙ)లో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, పిల్లలకు యూనిఫారాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి, హైస్కూల్ ఇన్‌చార్జ్ హెడ్ మాస్టర్ నాగరాజు, హేమలత మేడమ్, ఏఎన్ఎం (సూచీవీ) పుష్ప మేడమ్, ఆశా వర్కర్లు రాం నర్సమ్మ, సర్జన, ఎమ్. తబితా, అలాగే గర్భిణీలు, బాలింతలు, ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు మరియు తల్లులందరూ డీడబ్ల్యూఓ కార్యాలయం మిషన్ శక్తి విభాగం నుండి పవిత్ర, హేమలత, ప్రశీల ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పెయింటింగ్ కార్మికుడికి రూ.20 వేల బకాయి వేతనం అందజేత

**-బీఆర్‌టీయూ జోక్యంతో పరిష్కారం**

**-కాంట్రాక్టర్‌తో చర్చించి వేతనం ఇప్పించిన కార్మిక నాయకుడు రవి**

**-కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ**

**-న్యాయం చేసినందుకు బీఆర్‌టీయూ నాయకత్వానికి కార్మికుడి కృతజ్ఞతలు**



కుత్బుల్లాపూర్, జూలై 6 (విజన్ ఆంధ్ర): కుత్బు ల్లాపూర్ నియోజక వర్గంలోని దుండిగల్ మున్సిపల్ పరిధి గండి మైసమ్మ ప్రాంతానికి చెందిన పెయింటింగ్ కార్మికుడు సతీష్ కుమార్‌కు రావాల్సిన రూ. 20 వేల బకాయి వేతనాన్ని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జోక్యంతో అందజేశారు. సతీష్ కుమార్ పెయింటింగ్ కాంట్రాక్టర్ వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. గత నెలకు సంబంధించిన రూ. 20 వేల వేతనం చెల్లించాల్సి ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్ పలుమార్లు వాయిదా వేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించాడని బాధిత కార్మికుడు తెలిపాడు. పలుమార్లు కోరినా ఫలితం లేకపోవడంతో తోటి కార్మికుల సూచన మేరకు బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవిని కలిసి తన సమస్యను వివరించాడు. విషయం తెలుసుకున్న రవి వెంటనే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. అనంతరం కార్మికుడు సతీష్ కుమార్‌కు రావాల్సిన రూ. 20 వేల బకాయి వేతనాన్ని పూర్తిగా ఇప్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ, తనకు న్యాయం చేసి కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గాయాన్ని గేయంగా మలిచిన అనిత ఓ అనిత

**గాయాన్ని గేయంగా మలిచిన అనిత ఓ అనిత**

**రెండు దశాబ్దాలు అయిన చెదరని మాధుర్యం**

**తరాలను తడుముతున్న ప్రేమగీతం**

**ప్రత్యేక కథనం**

**తరాల శివ చరణ్ నాయుడు**



విజన్ ఆంధ్ర(06)హైదరాబాద్ : గాయంగా మారిన ప్రేమ జ్ఞాపకంగా మిగిలి కాలక్రమంలో వాడి పోతుంది
గేయంగా మలచుకున్న ప్రేమ మాత్రం చిరకాలం మనసును తడుముతూ హృదయంలో శాశ్వతంగా నిలిచిపోతుంది

ప్రేమలో గాయపడిన ప్రతి హృదయం తన కథను చెప్పలేక పోవచ్చు కానీ, కొన్ని గాయాలు మాటలై. కొన్ని మాటలు గేయాలై తరతరాల మనసుల్లో నిలిచిపోతాయి. అలాంటి అరుదైన ప్రేమ గీతమే అనిత ఓ అనిత, వ్యక్తిగత వేదనను సామూహిక అనుభూతిగా మలిచిన ఈ గేయం విడుదలై నేటికి ఇరవై వసంతాలు పూర్తయ్యాయి, రెండు దశాబ్దాల తర్వాత కూడా అదే ఆదరణ, అదే ఆవేదన, అదే మాధుర్యంతో శ్రోతల హృదయాలను తడుముతూనే ఉంది,

తెలుగు ప్రేమగీతాల చరిత్రలో అనిత ఓ అనిత ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది:

ప్రేమలోని వేదన, విరహం, ఆశ, జ్ఞాపకాల మాధుర్యాన్ని హృదయాన్ని హత్తుకునే పదాలతో ఆవిష్కరించిన ఈ గేయం అప్పటి యువతలో విశేష ఆదరణ పొందింది, ప్రేమను అనుభవించిన ప్రతి మనసు తన జీవితంలోని ఏదో ఒక క్షణాన్ని ఈ పాటలో చూసుకుంది, అదే ఈ గేయాన్ని కాలాన్ని జయించిన సృష్టిగా నిలబెట్టింది, ఈ గేయానికి పదాలను అందించిన రచయిత, గాయకుడు నాగరాజ్ తన వ్యక్తిగత భావోద్వేగాన్ని సాహిత్యంగా మలిచి లక్షలాది మంది హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయే గేయాన్ని అందించారు, ఆయన పదాల్లోని సహజత్వం, భావ వ్యక్తీకరణలోని లోతు, ప్రేమలోని ఆవేదనను పలికించిన తీరు అనిత ఓ అనితను సాధారణ ప్రేమగీతం స్థాయి దాటి ఒక భావోద్వేగ చరిత్రగా నిలబెట్టాయి,

విడుదలైన నాటి నుంచి ఈ గేయం యువతకు ఒక భావోద్వేగ ప్రతీకగా మారింది: కాలం మారింది, సంగీత ధోరణులు మారాయి, కొత్త తరాలు వచ్చాయి, అయినప్పటికీ అనిత ఓ అనిత మాధుర్యం మాత్రం ఏమాత్రం తగ్గలేదు. నేటికీ సామాజిక మాధ్యమాల్లో, సంగీత వేదికల్లో, కళాశాలల సాంస్కృతిక కార్యక్రమాల్లో, వ్యక్తిగత జ్ఞాపకాలలో ఈ పాట తరచూ వినిపిస్తూనే ఉంది.

ఈ గేయానికి ఇరవై వసంతాలు పూర్తైన సందర్భంగా:

హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సినీ, సాహిత్య, సంగీత రంగాలకు చెందిన ప్రముఖులు, కళాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ గేయ ప్రస్థానాన్ని స్మరించు కున్నారు, ఈ సందర్భంగా రచయిత నాగరాజ్ రచించిన కొత్త పాటను ఆవిష్కరించి, ఆయనను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ:

జీవితంలో ఎదురయ్యే బాధలను కళగా మలిచి సమాజానికి అందించడం గొప్ప సృజనాత్మకతకు నిదర్శనమని పేర్కొన్నారు, ఒక వ్యక్తి జీవితంలో జరిగిన అనుభవం లక్షలాది మంది హృదయాల్లో తమ అనుభూతిగా మారడం అనిత ఓ అనిత సాధించిన విశిష్ట విజయమని కొనియాడారు, ఒక గేయం కాలాన్ని దాటి తరాల్ని కలిపే శక్తి కలిగి ఉంటే, దానికి ఈ పాటే నిదర్శనమని అభిప్రాయ పడ్డారు,

వేడుకలో ప్రముఖ గాయని మధుప్రియ :

మధుప్రియ ఆలపించిన అనిత ఓ అనిత గేయం సభలోని ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేసింది, రెండు దశాబ్దాల క్రితం వినిపించిన అదే మాధుర్యం మరోసారి మార్మోగి, శ్రోతలను జ్ఞాపకాల లోకంలోకి తీసుకెళ్లింది, సభికులు చప్పట్లతో ఆమె గానాన్ని అభినందించారు.

జ్ఞాపకాల జల్లు:

కాలాన్ని జయించిన గేయం, ప్రతి సంవత్సరం వందలాది పాటలు విడుదల వుతుంటాయి, వాటిలో కొన్ని మాత్రమే కాలాన్ని జయించి తరతరాల హృదయాల్లో నిలిచి పోతాయి, అనిత ఓ అనిత అలాంటి అరుదైన గేయాల్లో ఒకటి, ప్రేమను అనుభవించిన ప్రతి మనసు తన జీవితంలోని ఏదో ఒక క్షణాన్ని ఈ పాటలో చూసుకుంటుంది. అందుకే ఇది కేవలం ఒక పాట కాదు, ఒక జ్ఞాపకం, ఒక అనుభూతి, ఒక తరం భావోద్వేగాల ప్రతిధ్వని.

గాయంగా మొదలైన ప్రేమ గేయంగా మారి:

తెలుగు సంగీత ప్రపంచంలో శాశ్వత చిరునామాగా నిలిచి పోయింది, ఇరవై ఏళ్లైనా అనిత ఓ అనిత మాధుర్యం చెదరలేదు, కాలం మారినా. తరాలు మారినా, ఈ గేయం మనసులను తడుముతూనే ఉంటుంది, ఈ కార్యక్రమంలో ప్రముఖులు కవి గాయకులు, చిన్న శ్రీశైలం యాదవ్, నల్గొండ గద్దర్, చరణ్ అర్జున్, మిట్టపల్లి సురేందర్, బోలె, కళ్యాణ్ కీస్, బుల్లెట్ బండి లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కో ఇన్‌చార్జ్ శ్రీమతి రోష్ని కుశాల్ జైస్వాల్, వరంగల్ శ్రీనివాస్, సందీపజాన, జీవి ఫోక్స్ వెంకటేష్, రౌడీ సింగర్ గోపి తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం వైఫల్యాలకు బీఆర్ఎస్ బాధ్యత వహించాలి



## కుళ్ళిన అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన గౌతమ బుద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ

దమ్మపేట ,జూలై 6 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,దమ్మపేట మండలం లోని జమేదారు బంజర పరిసర అటవీప్రాంతంలో ఈ నెల 1 వ తేదీన మృతి చెందిన అనాద మహిళా మృతదేహానికి సోమవారం గౌతమ బుద్ద స్వచ్చంద సేవా సంస్థ ఆద్వర్యంలో అంత్యక్రియలు జరిపారు. స్ధానిక పోలీసులు అనాద మృతదేహాన్ని గత మూడు రోజుల క్రితం అశ్వారావుపేట లోని ప్రభుత్వ వైద్యశాల కు పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. మృతదేహానికి సంబందించిన బంధువులు ఎవరూ రాకపోవడంతో అనాదగా గుర్తించిన పోలీసులు మందలపల్లి కి చెందిన గౌతమ బుద్ద స్వచ్చంద సేవా సంస్థ సహాయాన్ని కోరారు. కాగా మందలపల్లి పంచాయతీ కార్యదర్శి ,పోలీసుల సమక్షంలో గౌతమ బుద్ద స్వచ్చంద సేవా సంస్థ నిర్వాహకులు అనాద మృతదేహానికి అంత్యక్రియలు జరిపారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్ధాపకులు పాలడుగుల అబ్బులు ,షేక్ అజీమ్ , రొయ్యల కుమార్ ,జెసిబి సోము తదితరులు పాల్గొన్నారు.

## CPS ఉద్యోగుల జనజాగరణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమము

### - ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి




అక్కన్నపేట జూలై 6 విజన్ ఆంధ్ర బీఈరోజు CPS ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు ప్రజల మద్దతు కూడగట్టే లక్ష్యంతో చేపట్టిన “జ్రూా ఉద్యోగుల జనజాగరణ యాత్ర” పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, జ్రూా రద్దు చేసి ౧ూ౹ా అమలు చేయాలనే ఉద్యోగుల న్యాయమైన ఆకాంక్ష నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. జనజాగరణ యాత్రకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

## 108 అంబులెన్స్‌లో గర్భిణికి సురక్షిత ప్రసవం

### - అంబులెన్స్ సిబ్బంది చాకచక్యంతో తల్లి, బిడ్డ క్షేమం



జన్నారం, జులై 06 (విజన్ ఆంధ్ర) : అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సిబ్బంది చూపిన అప్రమత్తతతో ఒక గర్భిణీ అంబులెన్స్ లోనే పం డండి బిడ్డకు జన్మనిచ్చింది. జన్నారం మండలం లోని సింగరాయిపేట గ్రామానికి చెందిన శ్రీలత అనే గర్భిణికి సోమవారంరోజున పురిటి నొప్పులు రావ డంతో 108కు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది హుటాహుటిన అక్కడికి చెరుకోని ఆమెను లక్షటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుం డగా మార్గా మధ్యలో ఆమెకు నొప్పులు ఎక్కువగా కావడంతో గమనిచినా సిబ్బంది అక్కడే అపి పం డంటి ఆడ శిశువుకి పురుడు పోసి ఆసుపత్రికి తర లించారు. ఈ సందర్భంగా అత్యవసర సమయాల లో జన్నారం 108 సిబ్బంది చేస్తున్న సేవలను పలు వురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎం టి రమేష్, ఫైలెట్ రఫిక్ వున్నారు.

**మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు క్షమాపణ చెప్పాకే కేటీఆర్ విమర్శలు చేయాలి ప్రజాధనాన్ని వృథా చేసి ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారా?..**

**కేటీఆర్‌పై శ్రీధర్ బాబు ఫైర్ డ్యామ్ సేఫ్టీ నివేదికల ఆధారంగానే ప్రభుత్వ చర్యలు బీఆర్ఎస్ ప్రచారం అవాస్తవం:రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలి:**

**-మంత్రి శ్రీధర్ బాబు**



భూపాలపల్లి జిల్లా, జూలై 06 (విజన్ ఆంధ్ర ) : మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయడం సరికాదని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలపై ముందుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు.

భూపాలపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, రూ.1.20 లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్ర సాంకేతిక లోపాలు బయటపడిన తర్వాత కూడా బీఆర్ఎస్ నేతలు బాధ్యత వహించకుండా రాజకీయ విమర్శలు చేయడం విచారకరమన్నారు. ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రాజెక్టు నేడు ఈ పరిస్థితికి చేరడానికి కారణమైన వారే ఇప్పుడు మళ్లీ ప్రజలకు నీతులు చెప్పడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో కాంక్రీట్ బ్లాకులు దెబ్బతినడం, పైపింగ్, లీకేజీలు, నిర్మాణ లోపాలపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీణూూ) స్పష్టమైన నివేదిక ఇచ్చిందన్నారు. ఆ నివేదికల ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలు చేపడుతోందని తెలిపారు.

మేడిగడ్డ వద్ద నీటిని నిల్వ చేయడం వల్ల బ్యారేజ్ భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించారని, అలాంటి పరిస్థితుల్లో నీటిని నిల్వ చేయకుండా ఉండటం ప్రభుత్వ బాధ్యతేనని చెప్పారు. నీటిని నిల్వ చేయకపోతే దిగువ ప్రాంతాలైన ములుగు, ఏటూరునాగారం, భద్రాచలం ప్రాంతాలకు ప్రమాదం ఉండదని నిపుణుల నివేదికలు సూచిస్తున్నాయని, భద్రత దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని వెల్లడించారు. జూలై 14, 2025న కన్నెపల్లి పంప్‌హౌస్ మునిగిపోయిందని, సుమారు రూ.680 కోట్ల విలువైన పంపులు, మరో రూ.150 కోట్ల విలువైన పరికరాలు నీటమునిగాయని మంత్రి గుర్తు చేశారు. అన్నారం పంప్‌హౌస్ కూడా నీటమునిగిందని, ఇవన్నీ ప్రాజెక్టు రూపకల్పనలో జరిగిన లోపాలకు నిదర్శనాలని పేర్కొన్నారు.

మేడిగడ్డ వద్ద నీటి నిల్వలు లేకపోయినా పంపులు ఆన్ చేయవచ్చంటూ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని, ఇంజినీర్లకంటే ఎక్కువ సాంకేతిక పరిజ్ఞానం తమకున్నట్లు బీఆర్ఎస్ నేతలు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.

ప్రభుత్వం ఎలాంటి రాజకీయ ఉద్దేశంతో కాకుండా నిపుణుల నివేదికలు, డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకే చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన తప్పిదాలకు సమాధానం చెప్పాల్సింది బీఆర్ఎస్ నాయకత్వమేనని, వాస్తవాలను ప్రజలకు వివరించి క్షమాపణ చెప్పిన తర్వాతే విమర్శలు చేసే నైతిక హక్కు వారికి ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నప్పటికీ తమ ప్రభుత్వం వాస్తవాలు, నిపుణుల నివేదికలు, చట్టాలను విశ్వసిస్తూ ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టులో ఉన్న లోపాలను నిపుణుల సూచనల మేరకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చే చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసిందని ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా కాళేశ్వరం ద్వారా సాగునీరు అందలేదని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ బీమా వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే సుమారు 4.5 లక్షల ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మబోరని, ప్రజలే తగిన సమయంలో బీఆర్ఎస్‌కు మరోసారి గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట రాజబాబు, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, జనరల్ సెక్రటరీ వెంకయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోటస్ ఆసుపత్రిలో ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ ప్రారంభం

### -ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి

తాండూరు, జులై 6 (విజన్ ఆంధ్ర): పట్టణంలోని లారీ పార్కింగ్ సమీపంలో లోటస్ ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ సేవలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్ సేవలను ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ లోటస్ ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, బీసీ సంఘం నాయకులు కందుకూరి రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమీర్ అబ్దుల్లా, ఆసుపత్రి నిర్వాహకులు తదితరులు ఉన్నారు.



## పారిశుధ్యం అనేది ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి అత్యంత ముఖ్యమైన విధి – సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం జూన్ 6(విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలో గణేష్ టౌన్షిప్ వీధులను పరిశుభ్రంగా, మురికి కాలువలు శుభ్రం చేయించినారు పారిశుధ్యం అనేది ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి అత్యంత ముఖ్యమైనంది గ్రామ పంచాయతీ సిబ్బందితో టౌన్షిప్ లో వాడవాలల్లో శుభ్రం చేయించినారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, టౌన్షిప్ అధ్యక్షులు గుర్రం బాలరాజ్, కొయ్యడ రామచంద్రం, జిగురు ఉపేందర్, దోర్నాల రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

